ఈనాడు పెళ్లిపందిరి.నెట్
శ్రీఘ్రమేవ కల్యాణప్రాప్తిరస్తు
www.eenadupellipandiri.net
ఆగష్టు 27న కర్నూలులో
వీరశైవ లింగాయత్ వధూవరుల వివాహ పరిచయ వేదిక
ముందుగా రిజిష్టర్ చేసుకోవడానికి
నేడే ఆఖరి రోజు
రిజిష్ట్రేషన్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు
వివరాలకు: Ph: 8008551140, 8008551134, 9100058127

ఈనాడు చిత్తూరు
బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

తుడా.. భూమి బడా!



తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) వనరులను రెట్టింపు చేసేందుకు అధికారులు భూచక్రం తిప్పుతున్నారు. తుడాకు భూనిధి (ల్యాండ్ బ్యాంకు)ని పెంచేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. అభివృద్ధి పనులకు ప్రైవేటు స్థలాల జోలికి వెళ్లకుండా.. పూర్తిగా ప్రభుత్వ భూములనే వినియోగించుకునేలా ప్రణాళిక వేస్తున్నారు. తుడా పరిధిలో రెవెన్యూ, పోరంబోకు, ఇతర ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడున్నాయో ఆరా తీసి.. వాటిని స్వాధీనం చేసుకునేందుకు మంగళవారం తొలి అడుగు పడింది.

- భూబ్యాంకు పెంచుకునేందుకు ప్రయత్నం
- అభివృద్ధి పనులకు ఇక ఇబ్బందులుండవ్
- 9 మండలాల్లోని ప్రభుత్వ స్థలాల గుర్తింపు
- వచ్చే నెలలో ముఖ్యమంత్రికి నివేదిక

ఈనాడు, తిరుపతి, న్యూస్‌టుడే, కార్పొరేషన్

తుడా పరిధిలో 9 మండలాలు, 161 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో తుడా ఆధీనంలో కేవలం 500 ఎకరాల లోపు భూమి మాత్రమే ఉంది. దీంతో ఏ పని మొదలుపెట్టాలన్నా... ఏ అభివృద్ధి పని చేయాలన్నా... ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించి వారికి తగిన భూమిని కేటాయించాలన్నా ఇబ్బంది అవుతోంది. ఈ విషయాన్ని అధికారులు ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన కలెక్టరుకు తుడా భూబ్యాంకు పెంచే బాధ్యతలు అప్పగించారు. అసలు సర్కారు స్థలాలెక్కడున్నాయి? వాటి సేకరణకు ఉన్న ఇబ్బందులేంటి? తదితర విషయాలను మంగళవారం తుడా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉన్నతాధికారులు చర్చించారు. తుడాకు ప్రస్తుతం ఏకమొత్తంలో ఉండే భూముల కంటే.. చిన్నచిన్న కమతాలు (బిట్‌లు) అయినా అభివృద్ధి చేయడానికి బాగుంటుందని అధికారులకు చెబుతున్నారు. మండలాల్లో ఒకేచోట వందల ఎకరాల స్థలాలే చూడక్కర్లేదని, ఒకట్రెండు ఎకరాలు ఉన్నా దాన్ని తుడా ఆధీనంలోకి వచ్చేలా చేయాలని చెప్పారు. దీంతో తహసీల్దార్లు తమ వద్ద ఉన్న జాబితాను అధికారుల ముందు పెట్టారు. అందుబాటులో ఉన్న భూమిలో కనీసం 20 శాతం తీసుకున్నా బాగుంటుందని కలెక్టర్ చెప్పడంతో అసలు ఉన్న భూమిలో వివాదాస్పద భూములెన్ని..? అసలు అవెక్కడున్నాయి..? ఏదైనా అభివృద్ధి పనికి అక్కరకు వస్తుందా..? అనే కోణంలో క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు మండలాల

... మిగతా 2లో

తుడా పరిధిలోని మండలాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు

మండలం	భూనిధి (ఎకరాల్లో)
తిరుపతి	1475.5
చంద్రగిరి	2142.27
రేణిగుంట	3573.15
శ్రీకాళహస్తి	604.45
ఏర్పేడు	ఏమీ లేవు
ఆర్‌సీ పురం	316.61
పుత్తూరు	505.65
వడమాలపేట	2641.97
మొత్తం	11,259.60



ఆగస్టు 22న 'ప్రపంచ జానపద దినోత్సవం' సందర్భంగా కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల కళా ప్రదర్శనలో ఆకట్టుకున్న కేరళీయుల మల్లయుద్ధం.

మరిన్ని చిత్రాలు IIలో



విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి

నారాయణవనం మండలంలో ఘటన

10లో

శ్రీవారి క్షేత్రంలో.. నిఘా నేత్రం



తిరుమల శ్రీవారి దివ్య క్షేత్రంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. సీసీ కెమెరాల ద్వారా నిఘాను పటిష్ఠం చేయనుంది. రానున్న బ్రహ్మోత్సవాల నాటికి తిరుమల వ్యాప్తంగా అధునాతన సాంకేతికతతో కూడిన కెమెరాలను అమర్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. బహిరంగ ప్రదేశంలోని ప్రతి అంగుళంలోని కదలిక కెమెరాల్లో రికార్డు అయ్యేలా పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తున్నారు.

- తిరుమలలో 600 సీసీ కెమెరాల బిగింపు
- యంత్రాల ఆధునికత.. చిత్రంలో స్పష్టత
- బ్రహ్మోత్సవాల నాటికి పకడ్బందీ భద్రత

ఈనాడు, తిరుపతి, న్యూస్‌టుడే, తిరుమల: తిరుమలకు వచ్చే భక్తుల భద్రత దృష్ట్యా కొత్తగా 600 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఇటీవల వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని ఆచరణలో పెట్టే క్రమంలో భాగంగా.. తితిదే సీవీఎస్‌వో రవికృష్ణ మంగళవారం హెచ్‌సీఎల్, సిఫి, ఎన్‌ఈసీ కంపెనీలకు చెందిన సాంకేతిక నిపుణులతో తిరుపతిలో సమావేశమయ్యారు. ఈ బృందం తిరుమలలోనూ పలుచోట్ల పరిశీలించింది. కొత్తగా కొనుగోలు చేయనున్న 600 సీసీ కెమెరాల్లో ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం ఉండాలో చర్చించింది. రాత్రివేళలోనూ చిత్రాలు స్పష్టంగా తీయగలిగే కెమెరాలు ఎన్ని అవసరం? 2 మెగా పిక్సెల్, 4 మెగా పిక్సెల్‌తో ఉన్న కెమెరాలు ఎక్కడెక్కడ బిగించాలి? తదితర అంశాలు చర్చకు వచ్చాయి. ప్రస్తుతం తిరుమల వ్యాప్తంగా 650 సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటిలో

... మిగతా 2లో

నిమజ్జనానికి చిరునామా.. అభివృద్ధికి వీలునామా!

వినాయక చవితి పండుగ పేరు చెప్పగానే తిరుపతి వాసుల దృష్టంతా నగర శివారున ఉన్న వినాయకసాగర్ వైపు వెళ్లిపోతుంది. చవితి వేడుకల్లో కీలకమైన నిమజ్జన సందడి అంతా అక్కడే ఉంటుంది. తిరుపతి ప్రజలకు వినాయకసాగర్‌తో ఏళ్లనాటి అనుబంధం ఉంది. వినాయక ప్రతిమల నిమజ్జనానికి ఇదే చిరునామా. వచ్చే ఏడాది నుంచి ఇక్కడ నిమజ్జనం ఉండకపోవచ్చు... కంగారు పడకండి. అధికారులు దీనికోసం ప్రత్యామ్నాయం వెతుకుతున్నారు. అసలేమైంది..? వచ్చే ఏడాది ఎందుకు నిమజ్జనం ఉండదు..? కారణం ఏమిటి..? ఈ ప్రశ్నలన్నింటికి సమాధానమే ఈ కథనం. ఈనాడు, తిరుపతి

వినాయకసాగర్ సుందరీకరణకు సర్వం సిద్ధం



నగర శివారులో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వినాయక్‌సాగర్‌ను నగరవాసులకు ఆహ్లాదం పంచే చెరువుగా మార్చడానికి తుడా, నగరపాలక సంస్థ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. చెరువులో పూడిక తీసి.. చుట్టూ కంచె ఏర్పాటు చేసి.. నడకదారిని నిర్మించాలని భావిస్తున్నారు. అంతేకాదు.. అక్కడున్న కొద్ది ప్రదేశాన్ని చదును చేసి.. ఆహ్లాదకరంగా మార్చే ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నారు. పిల్లలకు ఆట పరికరాలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నారు. చెరువును పూర్తిగా సుందరీకరించి.. అందులోకి వచ్చే మురుగునీటి

... మిగతా 2లో

26న దివ్యాంగుల గ్రీవెన్స్ సెల్

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే : దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న (శనివారం) ప్రత్యేక ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ప్రతి నెలా మొదటి శనివారం నిర్వహించే గ్రీవెన్స్ సెల్‌ను జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న ఆదేశాల మేరకు నాలుగవ శనివారానికి మార్పు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా సచివాలయంలోని వివేకానంద భవనంలో వివిధ శాఖల అధికారులు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ అర్జీలను స్వీకరిస్తారన్నారు. జిల్లాలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



తిరుమలలో సీవీఎస్‌వో రవికృష్ణతో చర్చిస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు

శ్రీవారి క్షేత్రంలో.. నిఘా నేత్రం

(మొదటి పేజీ తరువాయి) కొన్నింటిని తొలగించి.. ఆ స్థానంలో కొత్తవి అమర్చనున్నారు. పాతవాటిని మరోచోట బిగించనున్నారు.

కమాండ్ కంట్రోల్ రూం: ఇప్పుడున్న కమాండ్ కంట్రోల్ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ఈ విభాగాన్ని పూర్తిస్థాయిలో ఆధునికీకరించాలని అధికారులు నిర్ణయించారు. ఈ విభాగం గతంలో నామమాత్రంగా పనిచేసేది. ఏదైనా ఘటన జరిగినప్పుడు ఆయా ప్రాంతాల్లోని సీసీ కెమెరాల్లో రికార్డయిన ఫుటేజీలను పరిశీలించడం వరకే పరిమితమైంది. ఇటీవల ఈ విభాగంలో సిబ్బందిని పెంచారు. ఒక్కో షిఫ్టులో ఐదుగురు సిబ్బంది పని చేస్తున్నారు. నిత్యం 15 మంది సిబ్బంది కెమెరాల్లో రికార్డవుతున్న సన్నివేశాలను వీక్షించడం ద్వారా.. మూడో కంటితో నిఘా వేసినట్లు అవుతోంది. అనుమానాస్పద వస్తువు కనిపించినా, అనుమానాస్పదంగా సంచరిస్తున్నా.. వెంటనే ఆ సెక్టార్‌లోని ఏవీఎస్‌వోకు సమాచారాన్ని చేరవేస్తుంటారు. ఇలా నిత్యం ఎవరెన్ని అంశాలను పసిగట్టారో తెలియజేసేలా ఓ రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నారు. ఈ కమాండ్ కంట్రోల్ వ్యవస్థకు సాంకేతిక హంగు లద్ది మరింత ఆధునికంగా మార్చనున్నారు.

దాత విరాళాలతో కొనుగోలు: తిరుమలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు పలువురు దాతలు ముందుకువచ్చారు. కెమెరాలు, ఇతరత్రా సాంకేతిక సహాయాన్ని తాము సమకూర్చుతామని బడా కంపెనీల అధిపతులు ఇప్పటికే తితిదే ఉన్నతాధికారులకు తమ సమ్మతిని తెలియజేశారు. ఓ కంపెనీ ఏడాదికి 150 చొప్పున కెమెరాలను అందించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. కెమెరాలు ఎక్కడెక్కడ అమర్చాలి? వాటి నాణ్యత, ధర, మార్గదర్శకాలు, వాటి వివరాలను దాతలకు తితిదే అధికారులు త్వరలోనే అందించనున్నారు. తితిదే పైసా ఖర్చు చేయకుండానే పూర్తిస్థాయిలో అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేయనుంది. బ్రహ్మోత్సవాల నాటికే ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్నతాధికారులు ఉన్నారు.

నిఘా విభాగానికి లేఖ: శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసేందుకు అనువుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ పై అంతస్తులోని నాలుగు కంపార్ట్‌మెంట్లను వినియోగించనున్నారు. ఇక్కడ ఒక్కో కంపార్ట్‌మెంట్‌లో ఎనిమిది డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ల (డీఎఫ్ఎండీ)తోపాటు ఒక్కో బ్యాగేజీ స్కానర్లను ఏర్పాటు చేయనున్నారు. వీటిని తితిదే నేరుగా కొనుగోలు చేయడానికి సాంకేతికంగా ఇబ్బందులు ఉన్నాయి. వీటి కొనుగోలు బాధ్యతను ఇతర విభాగాలకు అప్పగించాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ విభాగానికి నిఘా విభాగం ద్వారా ఇలాంటి పరికరాలు సరఫరా అవుతుంటాయి. నిఘా విభాగమే వీటిని కొనుగోలు చేసి వివిధ శాఖలకు అందజేస్తూ ఉంటుంది. తితిదేకు అవసరమైన 32 డీఎఫ్ఎండీలు, 8 బ్యాగేజీ స్కానర్లను అందించాల్సిందిగా కోరుతూ ఇప్పటికే అధికారులు లేఖ రాశారు. ఇవి అందుబాటులోకి వస్తే.. భక్తులను వేగంగా తనిఖీ చేయడంతో పాటు మహాద్వారం వద్ద క్యూలైన్లు త్వరితగతిన కదిలేందుకు అవకాశం ఉంటుంది.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

APPOINTMENTS
ఉద్యోగావకాశాలు

WANTED

Accounts Executive:
Minimum 2 Years Experience in Finance and Accounts with M.B.A (FINANCE)/ M.Com/ M.F.M/ B.Com,
Exposure in Tally ERP 9 is mandatory
Apply with your Resume within 5 days to

DORA
DORA GROUP OF COMPANIES
Plot No: 31 & 36, Industrial Estate, Settipalli Post, Renigunta Road, Tirupati - 517 506, A.P.
Ph:90001 35698. email:doragrouphr@gmail.com

విత్తనాల పంపిణీలో నిర్లక్ష్యం వద్దు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : నిర్లక్ష్యం చేయకుండా రైతులకు సకాలంలో ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు విజయకుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఏడీలు, ఏవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పలు మండలాల్లో విత్తనాలు అందుబాటులో లేవని రైతులు తమ దృష్టికి తెస్తున్నారన్నారు. విత్తనాల కోసం డిమాండు ఉంది. ఆ దిశగా అధికారులు అంచనా వేయలేకపోతున్నారని చెప్పారు. సకాలంలో డిమాండుకు అనుగుణంగా మండలాలకు తెప్పించుకుని పంపిణీ చేయాలన్నారు. ఈ-పాస్ విధానంలో ఎరువుల అమ్మకాలు జరగాలని జేడీఏ విజయకుమార్ తెలిపారు. ఎరువుల అమ్మకాల్లో ఈ-పాస్ యంత్రాల వినియోగం, పద్ధతులపై డీబీటీ రాష్ట్ర సమన్వయకర్త సునీల్‌జా, సాంకేతిక అధికారి రాజువర్ధన్‌లు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.



సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ జేడీ విజయకుమార్

రైతుల సమస్యలు సత్వర పరిష్కారం

- వ్యవసాయ శాఖ జేడీ విజయకుమార్



హాజరైన వ్యవసాయాధికారులు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : వ్యవసాయ రంగంలో రైతులకు ఎదురయ్యే సమస్యలను సత్వరమే పరిష్కరించి అండగా ఉంటామని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు విజయకుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో 'రైతు కోసం ఫోన్-ఇన్' కార్యక్రమం జరిగింది. వ్యవసాయ, అనుబంధ శాఖల నుంచి 21 సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి. ఉపాధిహామీ పథకంలో మామిడి చెట్లు నాటాం.. బిల్లులు ఇవ్వడం లేదని రామసముద్రం మండలం రైతు ఫిర్యాదు చేశాడు. పశువుల కొనుగోలుకు రుణాలు మంజూరు చేయాలని ఓ రైతు విజ్ఞప్తి చేయగా.. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాయితీపై జొన్నలు పి.కొత్తకోట పశువైద్యశాలలో మాత్రమే అందచేస్తున్నారని, పూతలపట్టు పశువైద్యశాలలో పంపిణీ చేయడం లేదని ఇద్దరు రైతులు ఫిర్యాదు చేశారు. ఐరాల మండలం నాంపల్లె చెరువు కట్టను బలోపేతం చేయాలని, ప్రమాదకరంగా ఉందని ఆ ప్రాంతవాసి విజ్ఞప్తి చేశాడు. పట్టు సాగుకు ప్రభుత్వం అందచేస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీ పథకాలు, సాగు పద్ధతులపై తెలియజేయాలని ఇద్దరు రైతులు కోరారు. ఉద్యాన శాఖ ఉపసంచాలకులురాలు సరస్వతి, వ్యవసాయ శాఖ ఏడీ మనోహర్, సేంద్రీయ సాగు జిల్లా ప్రత్యేక అధికారి జయచంద్రారెడ్డి, వ్యవసాయాధికారిణి భారతి వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుడా... భూమి బడా!

(మొదటి పేజీ తరువాయి) వారీగా తుడా అధికారులను నియమించారు. వీరు బుధవారం నుంచి క్షేత్రస్థాయిలో పరిశీలించి.. తహసీల్దార్లు ఇచ్చిన భూమి పరిస్థితిని పరిశీలించి.. ఆ వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. ఆ భూమి ఏ అవసరానికి ఉపయోగపడుతుందో. ఎలా అభివృద్ధి చేయవచ్చో వారు నిర్ణయిస్తారు.

ఏమైనా ఉంటే రిమార్కులు..గతంలో తొమ్మిది మండలాల పరిధిలో కొన్ని రెవెన్యూ భూములను పలు ప్రభుత్వ రంగ సంస్థలకే కేటాయించారు. అప్పటి పరిస్థితికి అనుగుణంగా వాటిని ఇతర సంస్థలకు ఇచ్చారు. అవి ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అక్కడ ఎలాంటి అభివృద్ధి, నిర్మాణాలు జరగలేదు. దీంతో రెవెన్యూ స్థలాలు కొన్నిచోట్ల అన్యాక్రాంతమయ్యాయి. ఇప్పుడు తుడాకు వాటిని కూడా అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాంటి స్థలాలు ఏమైనా ఉంటే గుర్తించి.. ఏ ప్రభుత్వ శాఖకు, ఎప్పుడు కేటాయించింది..? రిమార్కులు రాసి కలెక్టరుకు పంపాలని యోచిస్తున్నారు. వారు ఎలాగూ దాన్ని అభివృద్ధి చేయలేదు కాబట్టి.. తుడాకు కేటాయిస్తే అభివృద్ధికి బాగుంటుందనే కోణంలో భూమి తీసుకోవాలనేది అధికారుల అభిప్రాయం. రెవెన్యూ భూముల్లో ఆక్రమణలు, న్యాయపరమైన చిక్కులు ఉంటే వెంటనే దాన్ని తెలియపర్చాలని తహసీల్దార్లను కోరారు.

అభివృద్ధికి బాసటగా

తిరుపతిలో హోటళ్లు, వినోద భరిత జోన్లు ఏర్పాటు చేసేందుకు పలు ప్రయివేటు కంపెనీలు ఆసక్తి చూపుతున్నా... అనువైన స్థలాలను చూపేందుకు తుడా దగ్గర భూములు లేవు. బెంగళూరు, చెన్నై జాతీయ రహదారిపై చిన్నారులకు ఎమ్యూజ్‌మెంట్ పార్కు నిర్మించాలన్న ప్రతిపాదన ఏళ్ల నుంచి నానుతోంది. జాతీయ రహదారి పక్కనే తగినంత స్థలం లేకపోవడంతో దీనికి ముందడుగు పడటం లేదు. తిరుపతికి వచ్చిన యాత్రికులు ఒకట్రెండు రోజులు ఇక్కడే ఉండి మిగిలిన ఆలయాల్ని దర్శించుకోవడంతో పాటు వినోద భరిత కార్యక్రమాల్లో పాల్గొనేలా పర్యాటకాన్ని పర్యటకాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రణాళికలు ఉన్నాయి. తద్వారా స్థానికంగా ఉపాధి వనరులు పెరగడంతో పాటు నగరానికి ఆర్థికంగానూ లాభం చేకూరుతుంది. ఇవి సాకారం కావాలంటే తొలుత తుడాకు భూములను పెంచుకోవమే ముఖ్యమనే కోణంలో అధికారులు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

ప్రైవేటు భూములకు నోటిఫికేషన్

తుడా పరిధిలో ప్రైవేటు భూములున్న వారు సైతం ఆసక్తి ఉంటే తుడాకు అప్పగించవచ్చు. నూతన భూసమీకరణ చట్టం ప్రకారం ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూమిని తుడా తీసుకొని.. దాన్ని తగు రీతిలో అభివృద్ధి చేసి... అభివృద్ధి పనుల్లో తగిన వాటాను వారికి ఇస్తుంది. దీనికి పూర్తి విధివిధానాలతో త్వరలో నోటిఫికేషన్ వేస్తామని అధికారులు చెబుతున్నారు. ఇక భూబ్యాంకుపై సమగ్ర నివేదికను సెప్టెంబరు 3వ తేదీ కల్లా తయారుచేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. క్షేత్రస్థాయిలో భూములను వెంటనే పరిశీలించి ఎంత మొత్తం భూమి తుడా తీసుకునేందుకు వీలుంది..? ఎంత భూమి అభివృద్ధికి ఉపయోగపడుతుందనే లెక్కలను సవివరంగా ముఖ్యమంత్రి ముందుంచాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి సెప్టెంబరు 10, 11 తేదీల్లో తిరుపతికి వచ్చే అవకాశం ఉన్నందున అప్పటిలోగా అన్నీ పనులు అయిపోవాలని తొందరపడుతున్నారు. ఆయన దీనికి పచ్చజెండా ఊపడమే తరువాయి, వెంటనే తుడా ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోనుంది.

నిమజ్జనానికి చిరునామా.. అభివృద్ధికి వీలునామా!

(మొదటి పేజీ తరువాయి) శుద్ధి చేయడానికి సమాయత్తమవుతున్నారు. నీటిశుద్ధి తర్వాత అందులో బోటుషికారు, ఇతర నీటి ఆటలను ప్రవేశపెట్టి... శివారు ప్రాంతంలో ఉన్న చెరువును ఆహ్లాదకర జోన్‌గా తయారు చేయాలనేది ప్రణాళిక. తిరుపతి ప్రజలకు వారాంతాల్లో సరైన వినోద కార్యక్రమాలు, ఆహ్లాద వనరులు లేవు. వినాయక్‌సాగర్‌ను వినోదజోన్‌గా చేయాలని భావిస్తున్నారు.

చవితి తర్వాత పనులు.. వినాయక నిమజ్జనం పూర్తయిన తర్వాత చెరువు ఆధునీకరణ పనులు మొదలవుతాయి. రూ.60 లక్షలతో మొదట పూడికతీత పనులు చేపడతారు. ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయి. చవితికి ముందే పనులు చేద్దామని మొదట భావించినా.. నిమజ్జనానికి మరో ప్రత్యామ్నాయం చూడటం కష్టం కావడంతో ఈసారికి ఇక్కడే నిమజ్జనం నిర్వహించి ఆ తర్వాత పూడికతీత పనులు ప్రారంభిస్తే బాగుంటుందని అధికారులు ఆలోచన చేశారు. అలాగే చెరువు దిగువున సుమారు 100 ఎకరాల్లో ఆయకట్టు సాగవుతోంది. అక్టోబరు నుంచి చెరువు పనులు ప్రారంభిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదనేది అధికారుల ఆలోచన. 2018 సంక్రాంతికి కొత్త వినాయక్‌సాగర్‌ను తిరుపతి వాసులకు అందించాలనేది లక్ష్యం. ఇందుకు రూ.2కోట్లు అవసరం అవుతాయి.

నీటి శుద్ధి కోసం బృహత్ ప్రణాళిక... పనుల్లో వినాయకసాగర్‌లోకి వచ్చే మురుగునీటిని శుద్ధి చేయడమే అత్యంత కీలకం. నగరం నుంచి డ్రైనేజ్ ద్వారా వచ్చే రోజువారీ మురుగునీటిని చెరువులోకి వెళ్లకుండా వాటిని అత్యాధునిక సాంకేతికతతో పాటు, పర్యావరణహితమైన టెక్నాలజీని ఉపయోగించి నీటిని శుద్ధి చేయాలని భావిస్తున్నారు. ఇందుకు 'ఫైటోరిడ్' అనే ఉత్తరకొరియా సాంకేతికతను వినియోగించేందుకు సిద్ధమవుతున్నారు. కాలుష్యరహితంగా, సంప్రదాయ పద్ధతిలో నీటిని శుద్ధి చేసే ఈ ప్రక్రియ ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో అమలవుతోంది. రాష్ట్రంలో మొదట తిరుపతిలోనే ప్రవేశపెట్టనున్నారు. ఈ టెక్నాలజీ హక్కులను దక్కించుకున్న పుణేకు చెందిన సంస్థ ప్రతినిధుల బృందం ఇటీవల వినాయకసాగర్‌ను సందర్శించి.. టెక్నాలజీకి అవసరమైన ప్రాంతాన్ని గుర్తించారు. సర్వేలు చేసి వెళ్లారు. ఎలా అమలు చేయాలనే విషయమై అంచనాకు వచ్చారు.

ఫైటోరిడ్ అంటే..? ఇది అత్యాధునిక సంప్రదాయ నీటి శుద్ధి పద్ధతి. ఉత్తర కొరియాకు చెందిన ఈ టెక్నాలజీని ఇప్పటికే ముంబయి రాజ్యాపాల్‌భవన్‌లో ప్రయోగించి ఫలితాలను సాధించారు. లోనర్‌లోని నదీ సరస్సు శుద్ధి కోసం ఇదే సాంకేతికతనే వాడుతున్నారు. తూర్పు దిల్లీలోని తీన్‌మూర్తి భవన్, స్మృతివాటికలోనూ టెక్నాలజీ సాయంతో నీటిని శుద్ధి చేస్తున్నారు. దీనివల్ల నీరు సుమారు 70 నుంచి 85 శాతం మేర శుద్ధి అవుతున్నట్లు తేలింది.

శుద్ధి ఇలా.. ఈ పద్ధతిలో మూడు జోన్లు ఉంటాయి మొదటి జోన్‌లో చిన్నచిన్న చిప్స్‌ను, ఇసుకను, విరిగిన ఇటుకలను పెద్ద ప్రదేశంలో పోస్తారు. దీన్ని ఇన్‌లెట్ జోన్‌గా పిలుస్తారు. దీని నుంచి నీరు రెండోజోన్‌లోకి వెళుతుంది. ఇక్కడ నీరు అంతా శుద్ధి అయి.. తర్వాత మూడో జోన్ అవుట్‌లెట్ జోన్ నుంచి నీరు బయటకు వస్తుంది. రెండో జోన్‌లో ద్రవరూపంలోని కొన్ని రసాయనాలు, నైట్రోజన్, పాస్పరస్, కాలిఫోమ్ వంటి వాటితో పాటు కొన్ని మొక్కలను ఇక్కడ ఉంచి నీటిని పూర్తిగా శుద్ధి చేసి అవుట్‌లెట్ ద్వారా శాస్త్రీయపద్ధతిలో బయటకు పంపుతారు. మట్టి, మురుగును వేరు చేస్తారు. వాటితో ఇటుకలను తయారు చేసేందుకు లేదా వ్యర్థాలను వినియోగించుకునేలా మారుస్తారు. ఫైటోరిడ్ టెక్నాలజీలో ఖర్చుతో పాటు స్థలం, సిబ్బంది శ్రమ తక్కువగా ఉంటుంది. విద్యుత్తు అవసరం చాలా తక్కువ.

విజయవంతమైన పద్ధతి

ఇది తూర్పుదిల్లీలో విజయవంతమైంది. ఇప్పటికే టెక్నాలజీ హక్కులు పొందిన సంస్థల ఇంజినీర్లు వచ్చి.. వినాయక్‌సాగర్ పరిస్థితిని చూశారు. ఇక్కడ ఇది విజయవంతమైతే బోటుషికారుతో పాటు ఆహ్లాదకరంగా చెరువు మారిపోతుంది. తిరుపతి వాసులకు ఆనందాన్ని పంచుతుంది.

- హరికిరణ్, కమిషనర్, నగరపాలక సంస్థ

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

బొజ్జ గణపయ్య.. బేగి రావయ్యా!



రంగవల్లి... గణపయ్యకు ప్రణమిల్లి: ఆలయ అన్వేటి మండపంలో రంగవల్లులు వేస్తున్న కళాకారులు

✷ వరసిద్ధుని బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు... ✷ ఆలయంలో ఉట్టిపడుతున్న ఉత్సవ శోభ

ముసిముసి నవ్వులవాడా... మూషికవాహనా... చంద్రశేఖర కుమారా... భక్తజన ప్రియ దేవర.. పార్వతీ తనయ... సర్వపాప హరణా... వరసిద్ధి వినాయకా... సకల జన పరిపాలకా.. ఉదర నాగాభరణ ప్రకాశితా.. నమో నమామి.. పద్మ హస్త భూషితా... సదా స్మరామి... మహా ఏక దంతా.. ప్రణమిల్లాం మేమంతా.. నీదే ఈ జగ మంత... వరాల వేడుకకు వేళాయె.. సర్వం సిద్ధ మాయె.. ఓ బొజ్జగణపయ్య... బేగి రావయ్యా!!

-న్యూస్‌టుడే, కాణిపాకం

స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారికి వినాయక చవితి మొదలు 21 రోజులపాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలో ఇప్పటికే విద్యుత్తు దీపాలంకరణ పూర్తి చేశారు. ప్రధాన కూడళ్లు, తిరుపతి, చిత్తూరు, శ్రీకాళహస్తి పట్టణాల్లో స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. అగరంపల్లె వద్ద పెద్ద స్వాగత ఆర్చిని ఏర్పాటు చేస్తున్నారు. ఆలయంలో ఉత్సవ శోభ ఉట్టిపడే విధంగా రంగవల్లులు వేస్తున్నారు. క్యూలైన్లకు మెరుగులు దిద్దుతున్నారు. ఆలయంలోని వెండి కవచాలు శుభ్రం చేస్తున్నారు. గురువారం రాత్రి ఆలయంలో తిరుమంజన సేవ నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లలో అధికారులు తలమునకలవుతున్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఇంజినీరింగ్ అధికారులు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా రూ.100, రూ.51, రూ.10, ఉచిత, ప్రముఖులకు వేర్వేరుగా క్యూలైన్లను నిర్మిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న పనులతో ఆలయంలో ఉత్సవ శోభ ఉట్టిపడుతోంది. బహ్మోత్సవ ఏర్పాట్లను ఆలయ ఈవో పెనుమాక పూర్ణచంద్రరావు పర్యవేక్షిస్తున్నారు.



లక్ష్మీగణపతి.. విద్యాపరపతి: పుష్కరిణి వద్ద ఏర్పాటు చేసిన సరస్వతీ, ధనలక్ష్మీ అమ్మవార్ల సమేత వినాయకస్వామి కటౌట్

తులా గణపతి.. భక్తజన వినతి

వినాయకస్వామిని ఒక్కోక్కరు.. ఒక్కో రూపంలో పూజిస్తుంటారు. పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పోలస్వామి స్వర్ణమూర్తి ప్రతి ఏటా.. వినాయక చవితి సందర్భంగా వినూత్న రూపంలో వినాయకస్వామిని తయారు చేయడం ఆనవాయితీ చేసుకున్నారు. గురుసంక్రమణం సందర్భంగా గురు గ్రహం ఒక్కో రాశి నుంచి మరో రాశికి మారుతుంటుంది. ప్రస్తుతం కన్యారాశిలో ఉన్న గురువు.. వచ్చే నెలలో తులారాశికి మారనున్నారు. ఈ సందర్భంగా స్వర్ణమూర్తి తులారాశి వినాయకుని చిత్రీకరించారు. రెండు వైపులా గజముఖాలు.. ప్రధాన గజముఖంగా వినాయకస్వామిని ఉంచి కాలుపై కాలు వేసుకుని ఉండేలా.. ఎంతో చక్కగా చిత్రీకరించారు. చవితి సందర్భంగా.. ఇదే విధంగా మట్టి ప్రతిమను వాళ్ల కూడలిలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి



చిత్రకారుడు పోలస్వామి స్వర్ణమూర్తి



ఎకో ఏకదంత.. నీదే జగమంతా...

రేణిగుంట, న్యూస్‌టుడే: ఆదిదేవుడు వినాయకుడి ఉత్సవాలు ప్రతి ప్రాంతంలో ఘనంగా జరగాలన్న ఉద్దేశంతో ఉచితంగా పెద్ద మట్టి విగ్రహాలను ఆయా నిమజ్జన కమిటీలకు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర పర్యాటకశాఖ సంచాలకుడు సురేంద్రకుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక గంగమ్మ ఆలయ ఆవరణలో మంగళవారం ఆయన వివిధ ప్రాంతాలకు చెందిన కమిటీలకు విగ్రహాల టోకన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోకన్లు తీసుకున్న వారు ఈ నెల 24న ఉదయానే మంగళం సమీపంలోని బొమ్మల తయారీ కేంద్రాలకు చేరుకుంటే విగ్రహాలను పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా యువకులు అందరూ కలిసి కట్టుగా ఈ వేడుకలను చేసుకోవాలని ఆయన కోరారు. తాను తయారు చేయించే విగ్రహాలు 10 అడుగుల ఎత్తుతోపాటు మట్టి, పేపర్ ముక్కలతో ఉంటాయని వెల్లడించారు. పర్యావరణానికి ఇబ్బంది లేకుండా ఆ విగ్రహాలను తయారుచేయిస్తున్నట్లు తెలిపారు. తనకు ఎంత ఇబ్బందైనా విగ్రహాల పంపిణీ కొనసాగిస్తానని చెప్పారు. డిగ్రీ చదివే రోజుల్లో వినాయక భక్త బృందాలు పడే బాధను చూసి తనకు ఈ ఆలోచన వచ్చిందన్నారు. 1996 నుంచి ఇప్పటి వరకు నెల్లూరు, చిత్తూరు జిల్లాలతో పాటు తమిళనాడులోనూ ఉచితంగా విగ్రహాలను ఇచ్చాను. గత ఏడాది 975 విగ్రహాలు పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. తహసీల్దార్ నరసింహులునాయుడు మాట్లాడుతూ సురేంద్రకుమార్‌రెడ్డి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా రేణిగుంట పట్టణాధ్యక్షుడు వెంకటేష్‌చౌదరి, ఎన్ఆర్ఐ సీతారామయ్య, సభాపతి తదితరులు పాల్గొన్నారు.



విగ్రహాల టోకెన్లు అందిస్తున్న సురేంద్రకుమార్‌రెడ్డి, తహసీల్దార్ నరసింహులనాయుడు తదితరులు

ప్రకృతి మిత్ర.. పార్వతీ పుత్ర

మంగళం నుంచి పుత్తూరుకు చేరిన మట్టి ప్రతిమల తయారీ

మంగళం, పుత్తూరులో తయారయ్యే వినాయక ప్రతిమలకు చెన్నై, బెంగళూరు నగరాల్లో మంచి గిరాకీ ఉంది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పీవోపీ వినాయక ప్రతిమలు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని అక్కడి అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణహితంగా పుత్తూరులో తయారు చేసే విగ్రహాలకు గిరాకీ పెరిగింది. గత 15 సంవత్సరాలుగా వ్యాపారం దిన, దిన ప్రవర్ధమానమవుతోంది.

- న్యూస్‌టుడే, పుత్తూరు

రోజు రోజుకు వాతావరణ కాలుష్యం పెరిగిపోతోంది. కాలుష్యానికి ప్రధాన కారణం రసాయనాలు విరివిగా వాడటం. ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రంగు రసాయనాలు వాడకం పెరడంతో ఈ పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వినాయక చవితి పండుగ వస్తోందంటే పర్యావరణ ప్రేమికులు కాలుష్య రహిత విగ్రహాలు వాడాలని చెబుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వల్ల నీటి కాలుష్యం పెరగడంతో పాటు జీవరాశులు అంతరించి పోతున్నాయి. దీని వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది. తిరుపతి సమీపంలోని మంగళం బొమ్మల క్వార్టర్స్‌లో కాలుష్యరహితంగా గణపతి విగ్రహాల తయారీకి చర్యలు చేపట్టారు. ఇక్కడ నుంచి వెళ్లిన కొంతమంది పుత్తూరులో వినాయక ప్రతిమలు తయారు చేయడం ప్రారంభించారు. కాగితపు దుగ్గు, మైదాపిండి, ఆళ్వారు గడ్డ పిండిని విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్నారు. మంగళం, పుత్తూరులో తయారు చేసి వినాయక ప్రతిమలు నిమజ్జనం చేసి అరగంటలో కరిగిపోయే అవకాశం ఉంది. జిల్లాలోని మంగళం, పుత్తూరులలో సుమారు 400 కుటుంబాలు వినాయక పత్రిమల తయారీతో జీవనం సాగిస్తున్నాయి. మంగళంలోని బొమ్మల క్వార్టర్స్‌లో గత 30 సంవత్సరాలుగా వీటిని తయారు చేస్తుండగా పుత్తూరులో 15 సంవత్సరాల కింద ప్రారంభించారు. ఇక్కడ తయారు చేసే వినాయక ప్రతిమల కొనుగోలుకు చెన్నై, బెంగళూరు నగరాల నుంచి వచ్చే వ్యాపారులు మొగ్గు చూపుతున్నారు. కాలుష్యరహితమైన బొమ్మలకు ముందస్తుగానే కొంత పైకాన్ని చెల్లించి బుకింగ్ చేసుకుని ప్రతిమలు తీసుకెళ్తుంటారు. తమిళనాడు ప్రాంతంలో విగ్రహాలు తయారు చేసే వారు ఉన్నా నాణ్యతగా ఉండవనే ఉద్దేశంతో ఇక్కడే కొనుగోలు చేస్తున్నారు. నెల రోజులుగా ప్రతి రోజు ఓ లోడ్ ప్రతిమలు చెన్నైకు తరలిస్తున్నారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో తయారు చేసే విగ్రహాలను కొనుగోలు చేసేందుకు ప్రజలు అంత ఆసక్తి చూపడంలేదు. యేటా సుమారు రూ. కోటి వరకు బొమ్మల వ్యాపారం జరుగుతుంది.

400 కుటుంబాలకు ఉపాధి...

వినాయక ప్రతిమలు తయారులో 400 కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. మంగళంలో వీరు నివసిస్తున్న ప్రాంతానికి బొమ్మల క్వార్టర్స్ అనే పేరు వచ్చింది. ఆ స్థాయిలో ఏటా ఇక్కడ విగ్రహాలు తయారు చేస్తున్నారు. ఇక్కడ తయారు చేసే వినాయక ప్రతిమలన్నీ తమిళనాడులోని వివిధ పట్టణాలకు చేరుతాయి. అత్యధికంగా చెన్నై నగరానికి తీసుకెళ్తుంటారు.

రూ.2కోట్ల వ్యాపారం...

ఏటా వినాయక ప్రతిమల ద్వారా మంగళం, పుత్తూరు ప్రాంతాల్లో మాత్రమే కోటి వ్యాపారం జరుగుతోంది. పెట్టుబడి కింద తిరుపతిలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకు రూ.కోటి, బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.50లక్షలు, పద్మావతి మహిళా సొసైటీ రూ.50 లక్షలు రుణం తీసుకొని ఏడాది పొడవునా ప్రతిమల తయారీ చేస్తుంటారు. రూ.15 నుంచి రూ.50వేల వరకు ధర పలికే ప్రతిమలు తయారు చేయడం విశేషం.



అమ్మకానికి సిద్ధంగా గణేశుడి ప్రతిమలు

కాలుష్యరహితం వల్లే డిమాండ్...

తాము కాలుష్య రహిత వినాయక ప్రతిమలు తయారు చేయడం వల్లే చెన్నై లాంటి పట్టణాల్లో మంచి గిరాకీ ఉంది. నీటిలో నిమజ్జనం చేసిన అరగంటకే మొత్తం కరిగిపోతుంది. దీనికి తోడు చేపలకు ఇది ఆహారంగాను పనికొస్తుంది. నీటి కాలుష్యానికి అవకాశం ఉండదు. యేటా తాము ఎక్కువగా ఆర్డర్లపై చెన్నైలో వ్యాపారం చేస్తున్నాం.



- రవి, బొమ్మల క్వార్టర్స్ కార్యదర్శి, పుత్తూరు.

తిరుపతి

24న ప్రవేశాలకు గడువు

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలోని డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రంలో డిగ్రీ చేరదలచిన అభ్యర్థులు ఈనెల 24లోపు ప్రవేశాలు పొందాలని అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ మహదేవమ్మ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, ఐటీఐ, 3 సంవత్సరాల డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులైన వారు డిగ్రీలో చేరడానికి అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు చరవాణి సంఖ్య 81062 92102లో సంప్రదించాలని కోరారు.

తమిళనాడు ఉప ముఖ్యమంత్రికి సన్మానం

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తమిళనాడు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పన్నీరుసెల్వంను మంగళవారం తిరుపతికి చెందిన తెదేపా నాయకుడు డాక్టర్ బీఎల్ సంజయ్ కలిశారు. చెన్నైలోని ఆయన నివాసంలో కలిసి తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందజేసి సత్కరించారు. తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ తరఫున ఆయన పన్నీరుసెల్వంకు అభినందనలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న యానాదయ్య

నాయీబ్రాహ్మణులపై కక్షసాధింపు తగదు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తితిదే కళ్యాణకట్టలో పనిచేస్తున్న క్షురకులపై కక్షసాధింపు తగదని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యానాదయ్య అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా క్షురకులను కౌన్సెలింగ్‌లు, మైక్ అనౌన్స్‌మెంట్‌లతో రకరకాల ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుండు చేయించుకున్న వ్యక్తి రూ.10 దానంగా ఇస్తే అది పెద్ద నేరంగా భావించి ఉద్యోగం నుంచి తొలిగించిన అధికారులకు. చుట్టు పక్కల జరుగుతున్న లక్షలాది రూపాయల అవినీతి కనిపించడం లేదాని ప్రశ్నించారు. క్షురకులకు డబ్బులు ఇవ్వరాదంటూ మైక్ అనౌన్స్‌మెంట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కక్షసాధింపులు వెంటనే మానుకోవాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. తమ సంఘం ఆధ్వర్యంలో తితిదే నాయీబ్రాహ్మణ పరిరక్షణ సమితి ఏర్పాటు చేశామని, దీనికి కన్వీనర్‌గా లౌలీ వేంకటేశ్వర్లును నియమించినట్లు వెల్లడించారు. సమావేశంలో వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, కార్యదర్శి నరేష్‌బాబు, మహిళా అధ్యక్షురాలు జయంతి తదితరులు పాల్గొన్నారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పశువైద్య విశ్వవిద్యాలయ అధికారులు

ప్రశాంతంగా పీజీ కౌన్సెలింగ్

తిరుపతి(పశువైద్య విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని డెయిరీ టెక్నాలజీ, మత్స్య శాస్త్రాల్లో పీజీ, పీహెచ్‌డీ సీట్ల భర్తీకి మంగళవారం నిర్వహించిన కౌన్సెలింగ్ ప్రశాంతంగా ముగిసింది. డెయిరీ టెక్నాలజీలో ఉన్న రెండు పీజీ సీట్ల భర్తీ కోసం అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. మత్స్యశాస్త్రంలో 10 పీజీ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన కౌన్సెలింగ్‌కు 12 మంది విద్యార్థులు హాజరయ్యారు. మత్స్య శాస్త్రంలో ఒకే పీహెచ్‌డీ సీటు ఉండడంతో ప్రతిభ ఆధారంగా భర్తీ చేశారు. కౌన్సెలింగ్ మత్స్యశాస్త్ర డీన్ డాక్టర్ టీవీరమణ, డెయిరీ టెక్నాలజీ డీన్ డాక్టర పద్మనాభరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.

ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో అవకాశాలు మెండు

మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే: ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నట్లు రిసోర్స్ పర్సన్ అశోక్‌కుమార్ అన్నారు. తిరుపతి అర్బన్ మండలం మంగళం సమీపంలోని ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, మహిళా ఇంజినీరింగ్ కళాశాలల్లో మంగళవారం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ ఆధ్వర్యంలో టెక్‌నెక్స్, ఐఐటీ వారణాసి వారి సౌజన్యంతో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయమైన నైపుణ్యం ఉంటేనే సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించవచ్చుని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎన్.సుధాకర్‌రెడ్డి, డాక్టర్ డి.శ్రీనివాసులు, లిక్సన్ మున్నా, ప్రొఫెసర్ ఎ.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యకు మూడేళ్లు.. పరిష్కారానికి ఎన్నేళ్లు?

- ☛ కొద్దిపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న కళాశాల ఆవరణం
- ☛ వాన నీటికి మురుగునీరు తోడు
- ☛ శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో ఇదీ సంగతి

చిన్నపాటి వర్షానికే నగరంలోని శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం చెరువును తలపిస్తోంది. కళాశాల ప్రాంగణంలో పలు నిర్మాణ లోపాలతో పాటుగా కళాశాల వెనుక వైపు ఉన్న నివాస గృహాలకు సంబంధించిన మురుగునీరు కళాశాలలో ప్రవేశిస్తోంది. దాంతో కొద్దిపాటి వర్షానికే కళాశాల ముందు వైపున్న మైదానం పూర్తిగా చెరువును తలపిస్తోంది. కళాశాల ప్రధాన ద్వారం మనిషిలోతున మురుగునీరు నిలిచి ఉంటోంది.

- న్యూస్‌టుడే, తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం)





చెరువును తలపిస్తున్న కళాశాల ప్రాంగణం, కళాశాల ప్రవేశద్వారం వద్ద నిలిచిన వర్షపునీరు

కళాశాల వెనుకవైపున వందలాది నివాసగృహాలు ఉన్నారు. వీటి నుంచి వచ్చే మురుగునీరును ప్రధానకాలువకు మళ్లించాల్సిన బాధ్యత నగరపాలక సంస్థపై ఉంది. సిబ్బంది గత మూడేళ్లుగా భూగర్భంలోని దారులకు మరమ్మతు చేయకపోవడంతో మురుగునీరు మొత్తం పొంగిపొర్లి కళాశాల వైపు మురుగుకుప్పలు కొట్టుకొస్తున్నాయని విద్యార్థులు వాపోయారు. ఇదే విషయాన్ని గతంలో నగరపాలక సంస్థకు తెలియజేశామని, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కళాశాల వర్గాలు పేర్కొంటున్నాయి. కళాశాల ప్రధాన ద్వారం వద్ద మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేశారు. మురుగు నీరు కొట్టుకువచ్చి మంచినీరులో కలిసిపోతుండటంతో విద్యార్థులు నీటిని వినియోగించి జర్వాల బారిన పడ్డారని ఎస్‌జీఎస్ కళాశాల వసతిగృహ అధికారులు తెలిపారు. తాము అనారోగ్యం పాలౌతున్నా నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థులు చెప్పారు.

మైదానానికి మరమ్మతులు చేస్తే..

చిన్నపాటి వర్షానికే తటాకాన్ని తలపిస్తున్న నేపథ్యంలో మైదానాన్ని పూర్తిగా మరమ్మతులు చేయాల్సిన అవసరముంది. వర్షపునీరు ఎప్పటికప్పుడు బయటికి వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోని నేపథ్యంలో తితిదే అధికారులైనా స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు. ఎస్‌జీఎస్ వసతిగృహంలోనూ మరమ్మతులు చేయాల్సిన గదులు, మరుగుదొడ్లు ఉన్నాయి. వీటి అభివృద్ధిని పట్టించుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థులకే కష్టాలు



కళాశాలలో చిన్నపాటి వర్షానికి సైతం విద్యార్థులంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వర్షపునీటితో పాటు మురుగునీరు సైతం కళాశాలలో ప్రవేశిస్తోంది. దుర్వాసన భరించలేకున్నాం. ఈ సమస్య ఈనాటిది కాదు. గత మూడేళ్లుగా ఇదే పరిస్థితి కళాశాలలో నెలకొంది. తితిదే మాకెన్నో వసతులు కల్పిస్తోంది. నగరపాలక అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా మురుగునీరుతో సహవాసం చేస్తున్నాం. **- టెండుల్కర్, డిగ్రీ విద్యార్థి**

వ్యాధులు వస్తున్నాయి



కళాశాలలో ప్రవేశిస్తున్న మురుగునీటి ఫలితంగా ఇప్పటికే జ్వరాల బారిన పడ్డాం. పరిస్థితి ఇలాగే ఉంటే విష జ్వరాలు వచ్చినా ఆశ్చర్యం లేదు. తక్షణం తితిదే యాజమాన్యం మా సమస్యపై స్పందించాలి. కళాశాల మైదానానికి మరమ్మతులు చేయాలి. వసతిగృహాల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలి.

-నరేంద్రరెడ్డి, డిగ్రీ విద్యార్థి

కార్యశాలతో యువతకు ఉపయోగం

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: మానవ జీవితంతో సైన్స్ ముడిపడి ఉందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి.దుర్గాభవాని పేర్కొన్నారు. వర్సిటీ సెరికల్చర్ విభాగం ఆధ్వర్యంలో 'రీసెంట్ అడ్వాన్సెస్ అండ్ న్యూ విస్టాస్ ఇన్ బయాలజీ' అనే అంశంపై రెండురోజులపాటు నిర్వహిస్తున్న వర్క్‌షాపు(కార్యశాల) మంగళవారం వర్సిటీ సావేరి సమావేశ మందిరంలో ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌కు వీసీ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. బయాలజీలోని ప్రస్తుత పురోగమనాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. యువత మెదడుకు పదును పెట్టడానికి ఇలాంటి వర్క్‌షాప్‌లు ఉపయోగపడుతాయని తెలిపారు. అనంతరం వర్క్‌షాప్ కన్వీనర్ బెంగళూరుకు చెందిన ఐఎన్‌ఎస్‌ఏ శాస్త్రవేత్త ఆర్ఆర్‌రావు మాట్లాడుతూ సైన్స్ పట్ల ఆసక్తి ఉన్నప్పుడే నూతన ఆవిష్కరణలు చేయగలమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ మమత, డీన్ సంధ్యారాణి, సదస్సు కో-ఆర్డినేటర్ సుజాతమ్మ, సెరికల్చర్ విభాగాధిపతి భారతి, ఇతర ఆచార్యులు, విద్యార్థినులు, పరిశోధకులు పాల్గొన్నారు.



పాల్గొన్న ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధకులు

నేటి నుంచి న్యాయవాదుల విధుల బహిష్కరణ

తిరుపతి(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి న్యాయవాదుల సంఘం సభ్యులు రెండు రోజులు కోర్టు విధులు బహిష్కరిస్తూ మంగళవారం తీర్మానం చేశారు. రాష్ట్ర ఐకాస పిలుపు మేరకు తీర్మానం చేసినట్లు న్యాయవాదుల సంఘం కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఉభయ రాష్ట్రాల హైకోర్టు పరిధిలోని కోర్టుల్లో 2012కి ముందున్న కేసులన్నింటినీ జీరో పెండెన్సీకి తీసుకురావాల్సిందిగా సర్క్యులర్ జారీ చేసిన నేపథ్యంలో న్యాయవాదుల సంఘాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని న్యాయవాదుల సంఘాలు కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలపాలని రాష్ట్ర ఐకాస కోరింది. తిరుపతి న్యాయవాదుల సంఘం సభ్యులు బుధ, గురువారం విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

పేదల ఆరోగ్య రక్షణకు కృషి చేయాలి

మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే: పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చేతులు కలపాలని శెట్టిపల్లె పంచాయతీ సర్పంచి బత్తల స్వప్న కోరారు. తిరుపతి అర్బన్ మండలం శెట్టిపల్లె పంచాయతీ మంగళంలోని సాయిబాబా ఆలయంలో మంగళవారం తిరుపతికి చెందిన మానవత సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కాజల్‌ఆనంద్ మాట్లాడుతూ ఆరోగ్య సూత్రాలపై, స్వయం సంరక్షణపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రత ద్వారా రోగాలు దరిచేరకుండా చూడవచ్చుని తెలిపారు. మానవత సంస్థ అధ్యక్షుడు గుండ్రాజు సుకుమార్, తెదేపా నాయకుడు బత్తల గోపి, వార్డు సభ్యులు గోపీనాథ్, చిట్టెమ్మ, సుధాకర్, సంకల్ప హాస్పిటల్స్ ఎండీ కొండేటి మధుసూదన్‌రావు, పూర్ణాస్ రెమిడీ హాస్పిటల్ డాక్టర్ జి.వి.అనీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో గ్రామస్థులను పరీక్షిస్తున్న వైద్యులు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

తిరుపతి



విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ అథ్లెటిక్స్‌కు క్యాంపస్ స్కూల్ విద్యార్థిని

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: దేశరాజధాని న్యూదిల్లీలో ఈ నెల 27వ తేదీ నుంచి 29 వరకు నిర్వహించే జాతీయ అథ్లెటిక్స్‌కు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంకు చెందిన క్యాంపస్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న కె.త్రివేణి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వర రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు దొరస్వామి నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటుగా, క్రీడల్లో ఉత్తమ శిక్షణ అందజేస్తున్నట్లు చెప్పారు. పాఠశాల అభివృద్ధికి ఎస్వీయూ పూర్తిస్థాయిలో సహకరిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యూదిల్లీకి వెళ్తున్న కె.త్రివేణిని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

ఎస్వీయూలో అధ్యాపకుల నిరసన

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన ఏడో వేతన సవరణలను విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలకు వర్తింపజేయకపోవడాన్ని ప్రశ్నిస్తూ మంగళవారం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ అండ్ కాలేజ్ టీచర్స్ ఆర్గనైజేషన్ పిలుపు మేరకు అధ్యాపకులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్వీయూలో జరుగుతున్న డిగ్రీ జవాబుపత్రాల మూల్యాంకనంలో పాల్గొంటున్న డిగ్రీ కళాశాలల అధ్యాపకులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న 7వ వేతన సవరణను వెంటనే తమకు కూడా అమలు చేయాలని కోరారు. నిరసన ప్రదర్శనలో నాయకులు రాజేంద్ర నాయుడు, ఆనందరెడ్డి, వేణుగోపాల్, శివశంకర్‌రెడ్డి, నరసింహులు, గంగారాం, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలపై

ఉద్యమం

స్తంభించిన తపాలా సేవలు



నగరంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

తిరుపతి(కొర్లగుంట), న్యూస్‌టుడే: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెతో తపాలా సేవలు స్తంభించాయి. తిరుపతి తపాలా డివిజన్ పరిధిలోని 500 తపాలా కార్యాలయాల్లో 90 శాతం మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు వారం రోజులుగా సమ్మె చేపట్టడంతో రెండు లక్షలకు పైగా ఉత్తరాలు బట్వాడా కాకుండా నిలిచిపోయాయి. అత్యవసరమైన ఉత్తరాల విషయంలో సడలింపు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. బ్యాంకింగ్ సేవలు నిలిచిపోయి ఆర్థికపరమైన సమస్యలు సైతం ఎక్కువగా కనిపిస్తున్నాయి. సమ్మెలో భాగంగా తిరుపతితో పాటు శ్రీకాళహస్తి, సత్యవేడు, వాల్మీకిపురం, పీలేరు, పుత్తూరుల నుంచి పెద్ద ఎత్తున గ్రామీణ తపాలా ఉద్యోగులు తిరుపతి ప్రధాన తపాలా కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతి ప్రధాన తపాలా కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి, గాంధీ విగ్రహం కూడలి, రైల్వేస్టేషన్ మీదుగా కర్నాల వీధి, కృష్ణాపురం ఠాణా, గాంధీరోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యంలో అంబేద్కర్ విగ్రహానికి, గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి వినతిపత్రాలు సమర్పించి సమస్యలు పరిష్కరించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు శివరామిరెడ్డి, పద్మనాభం, కె.నాగయ్య, సత్యనారాయణ, రాధాకృష్ణ, మణి, కమల్ కన్నన్, శేఖర్, శంకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవకోన సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే: తిరుపతి కార్పొరేషన్‌లో కలిసిపోయినా జీవకోన ప్రాంతం సమస్యల్లోనే ఉందని, తక్షణం అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని వైకాపా రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి రాజేంద్ర డిమాండ్ చేశారు. సత్యనారాయణపురం కూడలిలో మంగళవారం వైకాపా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవకోన ప్రాంతంలో రోడ్లు, వీధులు కానీ సక్రమంగా లేవన్నారు. వీధుల్లోనూ అధిక శాతం మట్టిరోడ్లుగానే ఉన్నాయని అన్నారు. పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిందని ఆరోపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి ప్రసాద్ నిరసనకారుల వద్దకు చేరుకుని సమస్యలు విన్నారు. వారి నుంచి వినతి పత్రాన్ని తీసుకుని, కమిషనర్‌కు అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



జీవకోన మార్గంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న వైకాపా నాయకులు

ప్రభుత్వ వైఫల్యమే వైకాపాను గెలిపిస్తుంది

ఎంపీ వరప్రసాద్‌రావు

జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే: దుగరాజపట్టణం పోర్టు ఏపీ ప్రజల హక్కు అని తిరుపతి ఎంపీ వరప్రసాద్‌రావు అన్నారు. బైరాగిపట్టెడలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విభజన చట్టంలోనే దుగరాజపట్టణం పోర్టును నిర్మిస్తామని కేంద్ర సర్కారు హామీ ఇచ్చిందని, మూడేళ్లయినా ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబేనని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపి, కేంద్రానికి అంగీకార పత్రం అందజేస్తే తక్షణమే పనులు మొదలవుతాయన్నారు. నగరంలోని స్కావెంజర్స్ కాలనీలో ప్రజలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. అందుకే తాను ప్రజలతో కలసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్టే తీసువచ్చినట్లు తెలిపారు. నంద్యాల ఉపఎన్నికలో వైకాపానే విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలే కారణమన్నారు. ఈ సందర్భంగా ఆయన తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా దుగరాజపట్టనం, తూపిలిపాలెంకు చెందిన వైకాపా నాయకులు బాబురెడ్డి, దుష్యంతమయ్య, వెంకటసుబ్బారెడ్డి, మునస్వామిరెడ్డి, రామాంజులురెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ వరప్రసాద్‌రావు

తిరుపతి సినిమా



ప్రతాప్ - నేనే రాజు నేనే మంత్రి
జయశ్యామ్- జయ జానకీ నాయక
విఖ్యాత్- లై
బిగ్‌సినిమా- లై
వేల్‌రామ్స్- బాహుబలి 2
జగత్- ఫిదా
శ్రీనివాస- నక్షత్రం
కృష్ణతేజ- నేనేరాజు నేనేమంత్రి
సంధ్య - ఆనందోబ్రహ్మ
సీవీఎస్- నక్షత్రం
మినీ ప్రతాప్- ఫిదా
శ్రీనివాసతేజ- అనబెల్లె
పీజీఆర్- జయ జానకీ నాయక
తేజ - గౌతమనంద
ఐ.ఎస్.మహల్- శివగంగ
పళణి- పోదువగ ఎన్ మనసు తంగం(త)

25న స్విమ్స్ ఓపీ, ఓటీలకు సెలవు

తిరుపతి(స్విమ్స్), న్యూస్‌టుడే: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 25వ తేదీ స్విమ్స్ ఔట్‌పేషంట్, ఆపరేషన్ థియేటర్‌లకు సెలవు ప్రకటించినట్లు సంచాలకులు డాక్టర్ టి.ఎస్.రవికుమార్ తెలిపారు. స్విమ్స్ అత్యవసర సేవలు యథావిధిగా కొనసాగుతాయని చెప్పారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ బంధువులు, మిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులకు పదవీ విరమణ సందర్భంగా ఈనాడు దినపత్రికలో శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా ? ప్రకటనల కోసం ఈనాడు ఏజెంటు ను సంప్రదించండి లేదా ఈ నెంబరుకు ఫోన్ చేయండి

Cell:80082 24529

శ్రద్ధాంజలి



శ్రీ వేంకటేశ్వరుని పాదపద్మముల చెంత భగవంతుని అర్చన. కార్యక్రమాలు బాగా జరగాలని శ్రీ పి.వి.ఆర్.కె.ప్రసాద్ గారు కోరుకునేవారు. దానికి తగిన విధంగా ఎంతోమందికి ఉపాధి కల్పించారు. ఈ రోజు ఇంతటి మహామనిషి మా మధ్యన లేకపోవడం మాకు తీరనిలోటు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటూ...

శ్రీ పి.వి.ఆర్.కె.ప్రసాద్ గారు
మాజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
తిరుమల తిరుపతి దేవస్థానములు

డి.వి.నరసింహాచార్యులు, TTD, Spl. Gr. అర్చక (Retd), Sri T.T. తిరుమల
డి.కె.కిషోర్, లండన్ మరియు కుటుంబ సభ్యులు

దహనక్రియలు



మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన శ్రీ అనివినేని సుబ్బరామానాయుడు గారు 22-8-2017 వ తేదీ మంగళవారం రా॥ 8.30 గం.లకు స్వర్గస్థులైనారు. తదుపరి 23-8-2017 బుధవారం మ॥ 3-00 గం.లకు మా స్వగ్రామం నాగయ్యగారిపల్లి చంద్రగిరి (మం) నందు దహనక్రియలు జరుగునని తెలియజేయడమైనది. శోకతప్త హృదయాలతో...

శ్రీ అనివినేని సుబ్బరామానాయుడు గారు
తి.తి.దే. కాంట్రాక్టర్, నాగయ్యగారిపల్లి గ్రామం
చంద్రగిరి (మండలం)

జననం: 1946
మరణం: 22-08-2017

భార్య : ఎ.మస్తానమ్మ

కుమారులు : ఎ.జనార్ధన్‌నాయుడు, ఎ.రమేష్ నాయుడు
ఎ.మేఘవర్ణం నాయుడు మరియు కుటుంబసభ్యులు

సెల్: 99854 06899

శుభస్వీకరణ



మా ఇంటి దైవం
శ్రీ జి. వెంకటరామయ్య Ex. Army గారు
11-08-2017న సాయంత్రం స్వర్గస్థులైనారు.
వీరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చుటకు
నేడు అనగా 23-8-2017 వతేది బుధవారం
ఉ॥ 7గం॥ల నుండి ఉ॥ 9గం॥ల మధ్య చిన్నగొట్టిగల్లు మండలం
దేవరకొండలోని మా స్వగృహం నందు కర్మక్రియలు
జరుగునని తెలియజేయడమైనది. బాధతప్త హృదయాలతో ...

భార్య : జి. కాంతమ్మ

కుమారులు
జి. మురళీధర్, AEE
పంచాయితీరాజ్ పాకాల
జి. శ్రీధర్
వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్
గ్యారంపల్లి

కుమార్తె : జి. సుజాత,
అల్లుడు :
ఎ. భూపాల్, M.S(Civil Engg)
మనుమడు :
ఎం.దోహదప్రసన్న, (మున్న)
కాంట్రాక్టర్, జిల్లా ఉపాధ్యక్షులు, TSNV

శ్రీ జి. వెంకటరామయ్య, Ex. Army
రిటైర్డ్, బెంచ్ క్లర్క్, 3rd ADJ Court, తిరుపతి

CELL: 9440242797, 8333833377

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 80085 35328 80082 34889
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచినవారు ఈ నెంబరుకు ఫోన్ చేయండి 91771 11035 80085 97619
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీ కు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజు ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

కర్షక్ స్మార్ట్ గేర్ వీడర్ 50% సబ్సిడీలో లభ్యం. మెట్ట వ్యవసాయ భూములలో శక్తివంతంగా పనిచేస్తుంది. మీ ఉద్యాన మరియు వ్యవసాయ శాఖ అధికారులను సంప్ర॥ పూర్తి వివరాలకు: రత్నం ఇంజినీర్స్, Rjy, ✆ 98492 25736, 0883-2429161, 2436957, 2422983(R).

BUSINESS SERVICES

GST CDSL Approval/ GST Suvidha కేంద్రాలకు చిత్తూరు జిల్లా ఏరియాలవారీగా Franchisees ఇవ్వబడును. ✆ 91778 00021.

FURNITURE

TABLEMATS, YOGA Smart Mats, Been Bags, Beens Cloth Dryers, Memory Foam Pillows available from BVS E/P, Tilak Road, TPT. ✆ 92469 97709.

EDUCATION

SPOKEN ENGLISH

ఇంగ్లీషు, హిందీని తెలుగులాగే మాట్లాడాలనే మీ కోరికను కేవలం ఒకే ఒక నెలలో SFU (USA) + TST టెక్నాలజీ ద్వారా మీ ఇంటి/ ఆఫీస్ వద్దనే నేర్పించగలం. TPT. ✆ 99517 74479.

HOME TUTIONS

తిరుపతిలో 9, 10వ తరగతులవారికి మ్యాథ్స్, ఫిజిక్స్ ట్యూషన్ చెప్పబడును. సంప్రదించగలరు. ✆ 91005 45496.

HEALTH CARE

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

PATAN SYED BASHA, S/o. Patan Bashakhan (Old Name), Aravandlapalli (V), Yerravaripalem (M), Chittoor (Dt), A.P. My name changed as SYED KHAN, S/o. Patan Bashukhan (New Name).

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

తిరుపతి- రేణిగుంటరోడ్డునందు R.K.Hundai Showroom వెనుక ప్రదీప్తి రెసిడెన్సీలో 2 & 3 BHK Flats, 5th Floor నందు అమ్మకమునకు కలవు. ✆ 96524 30332.

PLOT FOR SALE

MM HOMES & Developers వారి తిరుపతి RC రోడ్డు రామాపురం నందు తుడా అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో ప్లాట్లు సేల్స్‌కు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ కలదు. ✆ 98851 88510/ 90328 75777.

LEASE / RENT

తిరుపతి ఎయిర్‌పోర్ట్‌కు అతిసమీపంలో 8,000 చ॥అ॥ గల భూమిలో 2,500 చ॥అ॥ కమర్షియల్ 3 అంతస్తుల భవనం Hotel, Rooms లీజుకు, రెంట్‌కు కలదు. ✆ 94443 05358.

TO-LET

తిరుపతి TVS షోరూం, ఇన్‌ఫ్లూయన్స్ ఎదురుగా 1st & 2nd Floors షాపులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 70938 27496.

JOBS

Wanted Exp. Sales Executives for Industrial Lubricants/ Products. 2 Wheeler Must. Email: hpclcfa@gmail.com, Ph: 94456 77000/ 94444 10207.

Wanted BPO Call Center Executives Telugu & Kannada Qualification: +2 to any Degree. Age: Min 21 Years. Good Salary With Good Incentive. Adrs: No. 11-46/2, Renigunta Main Road, Near Cotton Mill, Tirupati- 517501 Cnt- 7288880044

Work from Home. Online Computer Jobs. Just typing words. Earn 6000/- to 15500 PM. Daily payments. ✆ 91003 58988. (Tirupati)

విజయ ఆయిల్‌వారి (AP Oil Fed) C & F Agent అయిన M/S. Sai & Co, తిరుపతివారికి Tally, GST లో అనుభవం గల అకౌంటెంట్ (Male) కావలెను. (Full Time). ✆ 96181 40149, 93932 99996.

శ్రీబాలాజీ ఉడ్‌సైడ్ A/c రెస్టారెంట్, SVC ఏరియా, తిరుమలనందు క్యాషియర్స్, కెప్టెన్స్, వెయిటర్స్, క్లీనర్స్ కావలెను. ✆ 90002 02795, 94402 77720.

Wanted Male Managers for MNC. Qly: Inter/ Degree, Age: 18-30 (Un Married) Earn 12,000 During Training, 35,000 After Training. ✆ 99854 14206.

పీలేరు పట్టణంలోని కడపరోడ్డునందు గల A/c రెస్టారెంట్ నందు పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి, సౌత్ ఇండియన్ చెఫ్, వెయిటర్, వెయిటర్స్ క్లీనర్స్ కావలెను. Cont: 79951 75440, 80740 82867.

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

ఫైనాన్స్ కంపెనీలలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7097123016, 7097723016.

ఆడ వంటమనిషి & ఫార్చ్యూనర్ BMW ఆటోగేర్ కారు డ్రైవర్ కావలెను. కరీంనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లోనే ఉంటూ అన్ని రకాల టిఫిన్స్, వెజ్, నాన్‌వెజ్ వంటలు రుచికరంగా చేయగల ఆడ వంటమనిషి కావలెను. ఉచిత వసతి + ఆకర్షణీయమైన జీతం + మెడికల్ ఇన్సూరెన్స్ ఇవ్వబడును. ప్రతీ సంవత్సరం జీతం 2000/- పెంచబడును. సంప్ర: ✆ 99514 14512 / 98480 14512.

MEN FOR Medical Shop in Tirumala. Exp: 2 Yrs. Salary: 7,500 with Food. ✆ 99667 51288.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

కొత్తగా ప్రారంభించిన మా కంపెనీనందు పనిచేయుటకు 39 మంది స్త్రీ/ పు.లు కావలెను. జీతం: 9,600 + DA 4200 + ఫ్రీ రూం. అర్హత: 10th/ Inter/ Degree P/F. సం॥ సింధూ ప్రమోషన్స్, కె.కె.లే అవుట్, TPT. ✆ 90529 03093.

విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌నకు ఏరియాల వారీగా పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 91103 57220, 77949 15550.

ప్రముఖ కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 17 వేలు OTతో ఆపైన రూం+ భో ఫ్రీ. Q: 5th ఆపైన. 7097123055, 7097422984.

WANTED DELIVERY Boys to Cordial Couriers. Salary: 12 to 18,000. Need Bike License, Smart Phone. Contact: 80969 77706.

చిత్తూరుజిల్లా మహల్ BSA హాస్పిటల్‌నందు పనిచేయుటకు నర్సులు కావలెను. వివరములకు ఫోన్ నెంబరు 94404 49625.

WANTED EXPERIENCED BEAUTICIAN. Only for Ladies. Sal: 5,000- 10,000. Bhavani Nagar, Tirupati. ✆ 72004 45929.

అర్జంట్‌గా మార్కెటింగ్‌ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతము: 15,000/-. లేడీ ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. జీతము: 8,000. Qual: Degree. ✆ 93948 66668.

MIS EXECUTIVE for Tirupati- Excellent knowledge in MS Excel, MS Office & Database Mgnt. Corporate Company. Sal: 25,000. Send CV: pavan25259@gmail.com

ప్రముఖ వాటర్‌ప్లాంట్‌నందు పనిచేయుటకు లైసెన్స్‌గల డ్రైవర్లు మరియు హెల్పర్లు కావలెను. డ్రైవర్లు జీ: 12,000. హెల్పర్ జీ: 9,000. ✆ 95029 04420, 81858 60297.

తిరుపతి బైరాగిపట్టెడ పార్క్ దగ్గర బుక్ స్టోర్‌లో పనిచేయుటకు లేడీస్ (30 సం॥లోపు) వారు కావలెను. టైమింగ్స్ 8.00 AM to 7.00 PM. ✆ 96030 94429.

DRIVERS

బెంగుళూరులోని ఎయిర్‌పోర్టునందు పనిచేయుటకు టాక్సీ బ్యాడ్జ్ కమర్షియల్ లైసెన్స్‌గల అనుభవంగల డ్రైవర్లు కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 73489 98216.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకారేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

తక్కువ ఖర్చుతో... ప్రతి రోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనలు పొందండి

5 లైన్ల ప్రకటన రూ. 275/- మాత్రమే

జీఎస్‌టీ 5% అదనం

వాహనాలు అమ్మకం.. ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు, అమ్మకాలు... కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు....

వివరాలకు:
తిరుపతి
80087 09799
80085 97619
9177111035
చిత్తూరు
80087 09804
మదనపల్లి
8008001768

మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను ఈనాడు లో ఇవ్వండి

చిత్తూరు జిల్లా పేజీలో B/W ప్రకటన కేవలం రూ. 600/- మాత్రమే

చిత్తూరు జిల్లాలో కలర్ ప్రకటన రూ. 800/- మాత్రమే

GST 5% అదనం

Timings: 10 AM to 6 PM

నమూనా ప్రకటన W-3

Size: 3 x 5 H-5

జన్మదిన శుభాకాంక్షలు



మా ముద్దుల బాబుకి ఆశీస్సులతో... జన్మదిన శుభాకాంక్షలు

అమ్మ -నాన్న

Contact:
తిరుపతి: 91771 11035, 80087 09799, 80085 97619
చిత్తూరు: 80087 09804
మదనపల్లి: 80080 01768

సమ్మెలో బ్యాంకు ఉద్యోగులు

స్తంభించిన లావాదేవీలు



చిత్తూరులోని ఎస్బీఐ ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు

తిరుపతి(వాణిజ్యం), చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు మంగళవారం ఆందోళన బాట పట్టారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 66 మండలాల్లో 26 బ్యాంకులకు చెందిన 550 శాఖలు మూతపడ్డాయి. ఉదయం 10 గంటల నుంచి ఆందోళనకు దిగడంతో దాదాపు బ్యాంకింగ్ కార్యకలాపాలన్నీ రద్దయ్యాయి. ప్రైవేటు రంగానికి చెందిన 14 బ్యాంకులకు చెందిన 90 శాఖలు జిల్లా ప్రజలకు సేవలు అందించాయి. జిల్లాలో రోజువారి రూ.30 నుంచి 50 వేల కోట్లకు పైగా లావాదేవీలు జరుగుతుంటాయి. ఇందులో ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలు పూర్తిగా రద్దుకావడంతో రూ.10 వేల కోట్లకు పైగా లావాదేవీలు స్తంభించాయి. దీంతో వ్యాపార వర్గాలు తమ కార్యకలాపాలను బుధవారానికి వాయిదా వేసుకున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వ రంగ బ్యాంకులకు సంబంధించిన ఉద్యోగులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారు మూడు వేల మంది ఉద్యోగులు, అధికారులు తమ విధులకు గైర్హాజరై నిరసన తెలిపారు. సమ్మెతో ఏటీఎంల్లో నగదు ఖాళీఅయింది. దాంతో ఖాతాదారులు, జిల్లా ప్రజలు నగదు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కోటి మొక్కలు నాటేందుకు చర్యలు

జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: జిల్లాలో వనం-మనం కార్యక్రమం ద్వారా కోటి మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న పేర్కొన్నారు. మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో పాఠశాల పరిసరాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే 35 లక్షల మొక్కలను వివిధ హౌసింగ్ కాలనీల్లో నాటించినట్లు తెలిపారు. మొక్కలను నాటి వాటిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. జిల్లాలో ఉబ్బలమడుగు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. డీఎఫ్‌వో ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ అధికారిణి కీర్తి, జేసీ-2 చంద్రమౌళి, డీఎఫ్‌వో శ్రీనివాసులు, నారాయణాద్రి ఆసుపత్రి అధినేత శ్రీకాంత్, ఎస్ఈ ఇరిగేషన్ రామకృష్ణ, భాస్కర్‌రెడ్డి, బ్రహ్మయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులు ప్రారంభం

ఈనాడు కథనానికి స్పందన



రహదారిని జేసీబీతో మరమ్మతులు చేస్తున్న దృశ్యం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మండలంలోని కోటావూరు రహదారి మరమ్మతు పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. 'తారు ఆరే.. దారి మారే' శీర్షికన 'ఈనాడు' చిత్తూరులో ఈనెల 18న ఓ కథనం ప్రచురితమైంది. రూ.1.65 కోట్ల వ్యయంతో కొత్తగా వేసిన రహదారి కోసుకుపోయాయి. రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే రహదారి రూపురేఖలు కోల్పోయింది. దీనిపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు రహదారిని పరిశీలించి, నాణ్యతా లోపాలను సరిచేయాలని గుత్తేదారుని ఆదేశించారు. దీంతో కోసుకుపోయిన రహదారిని జేసీబీతో చదును చేస్తున్నారు. మళ్లీ గుంతలు పడకుండా ఉండేందుకు రోలరుతో తొక్కిస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ జేఈ జయప్రకాష్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ. .తారురోడ్డుకు ఇరువైపులా ఉన్న రహదారి గట్టి పరుస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసినా రహదారి దెబ్బతినకుండా మరమ్మతులు చేయిస్తున్నట్లు తెలిపారు.

రెండురోజుల్లో ఇళ్లపట్టాల ప్రక్రియ పూర్తి



రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకుంటున్న సంయుక్త పాలనాధికారి గిరీష

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : రెవెన్యూ అధికారులు ఇంటిపట్టాలకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేసి మరో రెండురోజుల్లోగా సంబంధిత గృహనిర్మాణ శాఖకు అప్పగించాలని జిల్లా సంయుక్త పాలనాధికారి గిరీష ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో వాల్మీకిపురం, గుర్రంకొండ, కలకడ, కలికిరి, కంభంవారిపల్లె మండలాల తహసీల్దార్లతో హౌసింగ్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల్లో ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విషయం ఆలస్యమవుతుండటంపై ఆయన ఆయా తహసీల్దార్లను ప్రశ్నించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు తొలుత రెవెన్యూ అధికారులు ఇళ్లపట్టాల ప్రక్రియను పూర్తిచేసి గృహ నిర్మాణశాఖకు అప్పగించాలన్నారు. అనంతరం ఆయన భూమి కొనుగోలు పథకంపై వాల్మీకిపురం మండలంలోని పట్టాదారు రైతులు, లబ్ధిదారులతో మాట్లాడారు. వారికి ఎదురవుతున్న ఇబ్బందులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 28వ తేదీలోగా పట్టాదారుల నుంచి భూమిని రిజిస్ట్రేషన్ చేయించేవిధంగా చర్యలు తీసుకోవాలని వాల్మీకిపురం తహసీల్దార్ ప్రమీలను ఆదేశించారు. మరో ఐదురోజుల లోపు భూములు ఇచ్చే రైతుల భూములకు సంబంధించి సబ్‌డివిజన్ చేసే పనులన్నీ పూర్తిచేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను 28లోపు భూములు రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

మదనపల్లెలో యువకుడి దారుణహత్య

☛ అనుమానాస్పద స్థితిలో మరొకరు ☛ హత్యేనంటూ బంధువుల ఆరోపణ



హత్యకు గురైన గుర్తుతెలియని వ్యక్తి

మదనపల్లె(నేరవార్తలు), న్యూస్‌టుడే: మదనపల్లె పట్టణంలో ఒకేరోజు ఇరువురు వ్యక్తులు మృతిచెందారు. గుర్తు తెలియని వ్యక్తి ఒకరు హత్యకు గురవగా.. మరొక వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చి అనుమానాస్పద స్థితిలో మరణించాడు.. దీనికి సంబంధించి రెండోపట్టణ ఇన్‌చార్జి సీఐ నిరంజన్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వెనుక ఉన్న మార్గంలో ఆంజనేయస్వామి గుడి సమీపంలో గుర్తుతెలియని యువకుడిని(35) కొట్టి చంపేసినట్లు మంగళవారం



చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి

ఉదయం సమాచారం రావడంతో ఎస్సై గంగిరెడ్డి తన సిబ్బందితో అక్కడకు వెళ్లి పరిశీలించారు. అతడి పూర్తి వివరాలు తెలియరాలేదు. హతుడి ఛాతీపై కుడిపక్కన.. కుడిచేతిపై ఆంగ్లంలో లక్ష్మి అన్న పచ్చబొట్టు ఉంది. అతడు సిమెంట్ కలర్ ప్యాంటు, పచ్చ, పసుపు వర్ణం గడులు ఉన్న చొక్కా ధరించి ఉన్నాడు. మృతదేహం పడి ఉన్న స్థలానికి కొంత దూరంలో రక్తపు మరకలు ఉన్నాయి. రక్తపు మరకలు పడిఉన్న ప్రాంతం నుంచి సుమారు 30అడుగుల దూరం మృత దేహాన్ని ఈడ్చుకెళ్లి పడేసినట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహం పక్కనే రెండు మద్యం బాటిళ్లు ఉండటంతో హత్య చేయడంలో ముగ్గురు గాని అయిదుగురు గాని పాల్గొని ఉండవచ్చని భావిస్తున్నారు. ఆ యువకుడి మృతదేహానికి కొద్దిదూరంలోనే బాహుదా కాలువ సమీపంలో మరో గుర్తుతెలియని వ్యక్తి(30 నుంచి 35 సంవత్సరాలు) అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గుర్తించి ఆసుపత్రికి తరలించారు. సదరు వ్యక్తి శరీరంపైనా గాయాలు ఉండటంతో అతడు కోలుకుంటే తప్ప పూర్తివివరాలు తెలిసే అవకాశం లేదని పోలీసులు పేర్కొన్నారు. హతుడి చిరునామా గాని, బంధువుల వివరాలు ఏమీ తెలియకపోవడంతో బీకేపల్లె-3 వీఆర్వో పి.నారాయణనాయక్ ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేశామని నిందితుల కోసం గాలిస్తున్నామని సీఐ తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు ఎస్సై గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఓ బృందాన్ని ఏర్పాటుచేసి విచారణ చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. హత్యకు వివాహేతర సంబంధం కారణమా.. లేక మద్యం మత్తులో గొడవ చోటుచేసుకుందా అనే దిశగా విచారణ చేపట్టామన్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని.. ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా ఉంటే రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి


చేపలు పట్టుకుని వచ్చేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం ఉదయం వెలుగు చూసింది. కురబలకోట మండలం నందిరెడ్డిగారిపల్లె పంచాయతీ సర్కారుతోపుకు చెందిన మస్తాన్‌వలి(35) ఈ నెల 20న ద్విచక్రవాహనంలో చేపలు పట్టుకుని వస్తానని చెప్పి ఇంట్లో నుంచి చేపల వల తీసుకుని వెళ్లాడు. అయితే మంగళవారం ఉదయం మదనపల్లె ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో విగతజీవుడై పడి ఉండటంతో ఆసుపత్రి సిబ్బంది మృతదేహాన్ని పోస్టుమార్టం గదిలో ఉంచారు. మృతుడి వద్ద ఉన్న చిరునామా ఆధారంగా కుటుంబసభ్యులకు సమాచారం అందజేశారు. దీంతో వారు ఆసుపత్రికి వచ్చి అతడిని ఎవరో చంపేశారని ఆరోపించారు. ఈ నెల 20న మస్తాన్‌వలి.. బురకాయలకోటకు చెందిన స్నేహితుడు రత్నయ్యతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తూ కురబలకోట రైల్వేగేటు వద్ద అదుపుతప్పి పడిపోవడంతో 108 సిబ్బంది వారిని మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. ఆసుపత్రిలో ఉండాల్సిన వ్యక్తి ఆసుపత్రి ఆవరణలోని చెట్టుకిందకు ఎలా వచ్చాడు..?, అతడిని ఎవరైనా కొట్టి చంపేశారా..? లేక అతడే మృతి చెందాడా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముదివేడు ఎస్సై వెంకటేశ్వర్లు వివరాలు సేకరించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసును మార్పు చేస్తామని ఆయన తెలిపారు. మృతుడికి భార్య షబానా, కుమారుడు సిద్ధిక్(1) ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో వారు కన్నీటిపర్యంతమౌతున్నారు.



అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన మస్తాన్‌వలి

పారిశ్రామికవాడలో టీ స్టాల్ వ్యాపారి హత్య

ఎర్రమరెడ్డిపాళెం (రేణిగుంట), న్యూస్‌టుడే: రేణిగుంట-తిరుపతి మార్గంలోని ఎర్రమరెడ్డిపాళెం పారిశ్రామికవాడ వద్ద ఒక వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఎర్రమరెడ్డిపాళెంకు చెందిన బాబు (42) పారిశ్రామికవాడలో టీ దుకాణం నడుపుతున్నాడు. దుకాణం వెనుక భాగంలోనే ఆయన ఇల్లు నిర్మించుకుని కాపురం ఉంటున్నారు. బాబుకు భార్య దుర్గా, కుమారుడు అభిషేక్, కుమార్తె సువర్ణ ఉన్నారు. అతని భార్య కుటుంబకలహాల కారణంగా నాలుగేళ్ల నుంచి విడిపోయి ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఎప్పటిలాగే సోమవారం కూడా అతను టీ దుకాణం మూసివేసిన అక్కడే నిద్రించారు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇనుపరాడ్లతో బాబు తలపై బలంగా కొట్టి దారుణంగా హత్య చేశారు. ఈ దాడిలో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. అనంతరం హంతకులు దుకాణానికి నిప్పుపెట్టారు. అర్ధరాత్రి పరిశ్రమల్లో పనిచేసే వారు కొందరు టీ తాగడానికి ఇక్కడికి వచ్చి చూసి రక్తపు మడుగులో పడి ఉన్న బాబును గమనించారు. వెంటనే గాజులమండ్యం పోలీసులకు సమాచారం అందించారు. అతనికి వినాయకపురంలో మూడు ఇళ్లు ఉన్నాయి. ఆస్తి కోసం హత్యచేశారా లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అని పోలీసులు విచారణ చేస్తున్నారు. రేణిగుంట పట్టణ వలయాధికారి నాగరాజుయాదవ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రక్తపు మడుగులో పడి ఉన్న బాబు మృతదేహం

రైలు నుంచి జారిపడి యువకుడు మృతి

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే : రైలులో తలుపు వద్ద కూర్చుని ప్రయాణిస్తూ.. ప్రమాదవశాత్తు జారిపడి యువకుడు రాజా(26) మంగళవారం మృతి చెందాడు. చిత్తూరు నగరంలోని చక్కెర కర్మాగారం వెనుకవైపున ఉన్న రైలు పట్టాల వద్ద మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి పానగల్లు గ్రామంలోని కృష్ణారెడ్డికాలనీకి చెందిన పళిణి కుమారుడు రాజా మేస్త్రీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మూడురోజుల క్రితం భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి తమిళనాడు వేలూరులోని గుడికి వెళ్లారు. రైలులో మంగళవారం తిరుగు ప్రయాణంలో రాజా రైలు బోగిలోని తలుపు వద్ద కూర్చుని ప్రయాణం చేస్తున్నాడు. రైలు చిత్తూరు చక్కెర కర్మాగారం వద్ద ఉండగా ప్రమాదవశాత్తు రైలు నుంచి పడ్డాడు. తలకు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రభుత్వ రైల్వే పోలీసు హెడ్‌కానిస్టేబుల్ రమణ సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతుని వివరాలు సేకరించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన రాజా

కృత్రిమ పిండ ఫలదీకరణ ప్రారంభం

పలమనేరు, న్యూస్‌టుడే: స్థానిక పశుపరిశోధనా కేంద్రం ఆధ్వర్యంలో కృత్రిమ పిండ ఫలదీకరణ కార్యక్రమం ప్రారంభమైనట్లు పశుపరిశోధనా కేంద్రం అధికారి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ గంగరాజు అన్నారు. మంగళవారం శ్రీవేంకటేశ్వర పశువైద్యవిశ్వవిద్యాలయం, జేకే ట్రస్టు ప్రతినిధుల బృందం స్థానిక పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న పరిశోధనలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం ఇక్కడ ఒంగోలు, పుంగనూరు జాతి పశువులకు సంబంధించిన పిండాలను వృద్ధి చేసే కార్యక్రమం జరుగుతోందన్నారు. ఎంపిక చేసిన రకం పశువులకు సంబంధించిన అండాలను సేకరించి గుంటూరు పరిశోధనా కేంద్రంలో కృత్రిమంగా ఫలదీకరించి పిండాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. అలా వృద్ధి చేసిన పిండాలను వేరే పశువుల్లో ఉంచి పుంగనూరు, ఒంగోలు జాతి దూడలుగా పుట్టించే ప్రక్రియ మొదలైందన్నారు. ఈ పర్యటనలో జేకేట్రస్టు సీఈవో డాక్టర్ శ్యాం, శాస్త్రవేత్తల బృందం సభ్యులు ప్రదీప్‌తివారి, డాక్టర్ కైలాష్, రమాకాంత్‌సాహు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్‌డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54,2002) క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చర మరియు స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి/ ఆస్తులను స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకం దారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన కేసులలో తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అదే పద్ధతి మరియు అక్కడ ఏమున్నదో అదే పద్ధతి"** పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. వెబ్ పోర్టల **(https://www.bankeauctions.com)** వద్ద ఏర్పాటుచేసిన ఇ-వేలం ప్లాట్ ఫారము ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకము నిర్వహించబడును.

బయానా డాక్యుమెంట్లు దాఖలు చేయుటకు చివరితేదీ మరియు సమయము తేది. 22-09-2017 సాయంత్రం 5.00 గం॥లకు

ఋణగ్రహీత/హామీదారులు : 1) **మెసర్స్ హిరణ్మయి కెమికల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహించువారు దాని మేనేజింగ్ డైరెక్టర్ : **వి. గణపతి రెడ్డి** 3-3336, సూర్యభవన్, లక్ష్మీపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా లేదా **మెసర్స్ హిరణ్మయి కెమికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహించువారు దాని మేనేజింగ్ డైరెక్టర్ : **వి. గణపతిరెడ్డి,** కడివీడు గ్రా॥ చిల్లకూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (2) **శ్రీ వీరంరెడ్డి గణపతి రెడ్డి,** తండ్రి రాఘవరెడ్డి, మెసర్స్ హిరణ్మయి కెమికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ 3-3336, సూర్యభవన్, లక్ష్మీపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా లేదా శ్రీ వీరంరెడ్డి గణపతిరెడ్డి తండ్రి రాఘవరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ మెసర్స్ హిరణ్మయి కెమికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2, పావని పార్కు, మెయిన్‌రోడ్డు, మాగుంట లే అవుట్, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్, నెల్లూరు జిల్లా. (3) **శ్రీ బొందిలి బాలాజీ సింగ్,** తండ్రి రాఘవసింగ్, 3-3336, సూర్యభవన్, లక్ష్మీపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (4) **శ్రీ చుండూరు జగన్మోహనరావు,** తండ్రి వెంకట రామానుజం శెట్టి, డోర్ నెం.2-384, చుండూరు వారి వీధి, నవాబుపేట, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, (5) **శ్రీ ఐత్తల సుబ్బారెడ్డి** తండ్రి క్రిష్ణారెడ్డి, తిప్పవరపుపాడు గ్రా॥ మరియు పోస్టు, గూడూరు మం॥ ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (6) **శ్రీ చిల్లకూరు రవీంద్రారెడ్డి** తండ్రి రామసుబ్బారెడ్డి, దొరవుకట్ట గ్రా॥ సిద్ధవరం పోస్టు, కోట మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (7) **శ్రీ ఆత్మకూరి నవీన్** తండ్రి వేణుగోపాల్‌రెడ్డి, డోర్ నెం. 6-54. బ్రాహ్మిణ్ వీధి, గూడూరు. ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (8) **శ్రీ గొనుగుంట వెంకటరంగం,** తండ్రి రంగనాయకులు. డోర్ నెం. 7/91, రామాలయం వీధి, కనిగిరి, ప్రకాశం జిల్లా. (9) **శ్రీ కీర్తిపాటి రామక్రిష్ణం రాజు,** తండ్రి సుబ్బరాజు, రాజులకండ్రిగ గ్రా॥, తిరుమల కుప్పం పోస్టు, పుత్తూరు మండలం, చిత్తూరు జిల్లా.

__హామీదారులు__ : (1) **శ్రీమతి ఐత్తల విజిత,** భర్త సుబ్బారెడ్డి, తిప్పవరపువాడు గ్రామం మరియు పోస్టు గూడూరు మం॥ ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (2) **శ్రీమతి చిల్లకూరు ఉమారాణి,** భర్త రవీంద్రరెడ్డి, దొరవుకట్ట గ్రా॥ సిద్ధవరం పోస్టు, కోట మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (3) **శ్రీమతి వీరంరెడ్డి శాంతి ప్రభ,** భర్త గణపతిరెడ్డి, ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2, పావని పార్కు మెయిన్ రోడ్డు, మాగుంట లే అవుట్, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (4) **శ్రీమతి చుండూరు పద్మావతి,** భర్త జగన్మోహనరావు, డోర్ నెం.2-384, చుండూరు వారి వీధి, నవాబుపేట, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, (5) **శ్రీమతి ఎర్రంరెడ్డి సుదర్శనమ్మ,** భర్త శివమూర్తిరెడ్డి, డోర్ నెం. 31-534బి, ఎ.సి.నగర్, నెల్లూరు. (6) **శ్రీ ఆత్మకూరి వేణుగోపాల్ రెడ్డి** తండ్రి నర్సారెడ్డి, డోర్ నెం. 6-54, బ్రాహ్మిణ్ వీధి, గూడూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (7) **శ్రీ కీర్తిపాటి రామకృష్ణంరాజు,** తండ్రి సుబ్బరాజు, రాజులకండ్రిగ గ్రా॥ తిరుమల కుప్పం పోస్టు, పుత్తూరు మండలం , చిత్తూరు జిల్లా. (8) **శ్రీ వీరంరెడ్డి గణపతిరెడ్డి,** తండ్రి రాఘవరెడ్డి 3-3336, సూర్యభవన్, లక్ష్మీపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (9) **శ్రీ బొందిలి బాలాజీ సింగ్,** తండ్రి రాఘవసింగ్, 3-3336, సూర్యభవన్, లక్ష్మీపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు. ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, (10) **శ్రీ చుండూరు జగన్మోహనరావు,** తండ్రి వెంకటరామానుజం శెట్టి, డోర్ నెం,2-384, చుండూరు వారి వీధి, నవాబుపేట, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, (11) **శ్రీ ఐత్తల సుబ్బారెడ్డి,** తండ్రి కృష్ణారెడ్డి, తిప్పవరపుపాడు గ్రా॥ మరియు పోస్టు, గూడురు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్, నెల్లూరు జిల్లా. (12) **శ్రీ చిల్లకూరు రవీంద్రారెడ్డి,** తండ్రి రామసుబ్బారెడ్డి, దొరవుకట్ట గ్రామం, సిద్ధవరం పోస్టు, కోట మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (13) **శ్రీ ఆత్మకూరి నవీన్** తండ్రి వేణుగోపాల్‌రెడ్డి, డోర్ నెం. 6-54, బ్రాహ్మిణ్ వీధి, గూడూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. (14) **శ్రీ గొనుగుంట వెంకటరంగం,** తండ్రి రంగనాయకులు. డోర్ నెం. 7/91, రామాలయం వీధి, కనిగిరి, ప్రకాశం జిల్లా.

తేది. 15-03-2016, నాటికి బకాయి మొత్తం రూ. 14,82,00,000/- నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు **డిమాండ్ నోటీసు తేది. 20-12-2014**

ఈ - ఆక్షన్ తేది మరియు సమయం : 25-09-2017 మ॥ 12.00 గం॥ల నుండి మ॥ 1.00గం॥ వరకు

ఆస్తి వివరములు	రిజర్వుధర (రూ) / ధరావత్తు బిడ్డు పెంచవలసిన మొత్తం
(1) **శ్రీ కె.రామకృష్ణంరాజుకి** చెందిన 200 చ॥గ॥ల ఖాళీ ఇంటి స్థలం సర్వే నెం. 358/5,6,7,8, 9, ప్లాట్ నెం. 73, రాక్ నెం. 1285/జి1/2004, నెం. 49, గజలక్ష్మీనగర్, రఘునాథ్ రిసార్ట్స్ ప్రక్కన, రామానాయుడు కళ్యాణ మండపం దగ్గర, అవిలాల గ్రామము, తిరుపతి రూరల్ మండలం, చిత్తూరు జిల్లాకి హద్దులు : **తూర్పు** : దరఖాస్తుదారునికి చెందిన ప్లాట్ నెం. 74, **పడమర** : అమ్మకం దారులుకి చెందిన ప్లాట్ నెం. 72, **ఉత్తరం** : అద్దూరి సుహాసినికి చెందిన ప్లాట్ నెం. 64, **దక్షిణం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు.	రూ॥ 37,00,000/- రూ॥ 3,70,000/- రూ॥ 10,000/-
(2) **శ్రీ కె.రామకృష్ణంరాజుకి** చెందిన 200 చ॥గ॥ల ఖాళీ ఇంటి స్థలం సర్వే నెం. 358/5,6,7,8, 9, ప్లాట్ నెం. 74, రాక్ నెం. 1285/జి1/2004, నెం. 49, గజలక్ష్మీనగర్, రఘునాథ్ రిసార్ట్స్ ప్రక్కన, రామానాయుడు కళ్యాణ మండపం దగ్గర, అవిలాల గ్రామం, తిరుపతి రూరల్ మండలం, చిత్తూరు జిల్లాకి హద్దులు : **తూర్పు** : ఇండిముడుగు రాజేశ్వరికి విక్రయించేందుకు ఒప్పుకున్నా ప్లాట్ నెం. 75, **పడమర** : దరఖాస్తుదారుకు చెందిన ప్లాట్ నెం. 73, **ఉత్తరం** : అద్దూరి సుహాసినికి చెందిన ప్లాట్ నెం. 64, **దక్షిణం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు.	రూ॥ 37,00,000/- రూ॥ 3,70,000/- రూ॥ 10,000/-

నియమ, నిబంధనలు

1. అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మేరకు ఏ ఆస్తికీ తాకట్టు రుణభారములూ లేవు. అయినప్పటికీనీ, బిడ్డు దాఖలు చేయుటకు ముందుగా తమ స్వంత ఆసక్తిపై ఆసక్తిగల బిడ్డర్లు తాకట్టు రుణ భారములు, వేలము వేయుచున్న ఆస్తి/ఆస్తుల టైటిల్ మరియు ఆస్తికి చెందిన క్లెయిములు/హక్కులు/బకాయిలకు సంబంధించి వ్యక్తిగత విచారణలు చేసుకొనవలెను. ఇ-వేలము ప్రకటన ఏ విధముగానూ బ్యాంకు తరుపు ఎట్టి ప్రాతినిధ్యము లేక బాధ్యతనూ సూచింపనేరదు బ్యాంకునకు తెలిసిన మరియు తెలియని అన్ని ప్రస్తుతము ఉన్న మరియు భవిష్యతులోని తాకట్టు రుణభారములతో ఆస్తి విక్రయించబడుచున్నది. ఏ విధమైన మూడవ పార్టీ క్లెయిములు/హక్కులు/ బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డు క్రెడిటారు ఏ విధముగనూ బాధ్యలు కాజాలరు.
2. బిడ్డు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తి మరియు నిర్దేశనముల గురించి తనిఖీ చేసి మరియు తమను సంతృప్తి పరచుకొనుట బిడ్డర్ల బాధ్యత ప్రచురణ తేదీ నుండి డాక్యుమెంట్లు మరియు బయానా దాఖలు చేయు చివరి తేదీవరకు అన్ని పనిదినములలో ఉ.10.00గం॥ నుండి మ. 5.00 గం. వరకు సైటు వద్ద ఆస్తి/ ఆస్తులను తనిఖీ చేసుకొనుటకు ఆసక్తిగల బిడ్డర్లు అనుమతించబడుదురు.
3. అన్ని పన్నులు విద్యుత్ ఛార్జీలు వేలంలో విజయం పొందిన బిడ్డర్స్ భరించవలెను.
4. లాగిన్ ID మరియు పాస్‌వార్డ్ ద్వారా వెబ్‌పోర్టల్ : **https://www.bankeauctions.com** ద్వారా ఆసక్తిగల బిడ్డర్లు తమ బయానా దాఖలు చేయవలెను. (యూజర్ID & పాస్ వార్డ్‌లు **https://www.bankeauctions.com** తో తమ పేరు నమోదు చేసికొనుట ద్వారా ఉచితముగా పొందవచ్చును. బయానా **NEFT/RTGS** ద్వారా దిగువ ఖాతాకు చెల్లించవలెను. ఖాతా:**31313605026**, ఖాతా పేరు : **SARB Collection Account Name of the Beneficiary: State Bank of India IFSC Code : SBIN 0006846** చెక్కులు / డిమాండు డ్రాఫ్టులు బయానా మొత్తము కొరకు స్వీకరించబడవని దయచేసి గమనించగలరు.
5. లాగిన్ ID & పాస్‌వార్డ్ కల్పించుకొనుట, డేటా అప్‌లోడింగ్ బిడ్ దాఖలు, ఇ-బిడ్డింగ్ విధానంపై శిక్షణలో సహాయము పొందగోరు ఆసక్తి గల బిడ్డరు **M/s. C1 India Pvt. Ltd., Udyog Vihar, Phase 2, Gulf Petrochem Building, Building No. 301, Gurgaon, Haryana-122015, Telephone : 0124-4302000, P. Dharani Krishna, Mobile No. 9948182222, Help Line e-mail ID : support@bankeauctions.com** వారిని సంప్రదించగలరు మరియు ఏదేని ఆస్తికి చెందిన విచారణకు పనిదినముల కార్యాలయ పని వేళలలో సంప్రదించండి. శ్రీ పి.సుబ్రమణ్యం మొబైల్ నెం. **+91-8330903917, 0891-2739126** e-mail ID : agmsarc.vsp@sbi.co.in
6. తమ బిడ్డు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా **M/s C1** ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్ పోర్టల్ **https://www.bankeauctions.com** పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరబడియున్నారు.

ఆస్తి తనిఖి మరిన్ని వివరాలకు సంప్రదించవలసినవారు : 9959133534, 9666694259

తేది. : 21-08-2017
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి
భారతీయ స్టేట్‌బ్యాంక్, విశాఖపట్నం

గురి తప్పని.. రామబాణం



- అంతర్జాతీయ పోటీల్లో దేశానికి స్వర్ణం
- ఎస్బీ డీఎస్పీ రామ్‌కుమార్ సత్తా

చిన్నప్పటి నుంచే ఆటలంటే ఇష్టం.. అందులోనూ టెన్నిస్ అంటే మరీనూ. 8వ తరగతిలో ప్రభుత్వ క్రీడా పాఠశాలకు ఎంపికవడం.. 1991లో ఎస్సై ఉద్యోగం.. విధి నిర్వహణలో అంచె లంచెలుగా ఎదిగి డీఎస్పీ స్థాయికి చేరుకోవడం వెనక ప్రధాన కారణం ఆ ఇష్టమే. క్రీడా కోటాలో పోలీసుశాఖలోకి అడుగుపెట్టిన డీఎస్పీ రామ్‌కుమార్ ఇటీవల లాస్ ఏంజెల్స్‌లో జరిగిన ప్రపంచ పోలీస్ టెన్నిస్ పోటీల్లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు. వృత్తి జీవితంలో రాణిస్తూనే.. క్రీడల్లోనూ తన సత్తా చాటుతున్న ఆయన గురించి కథనం..

చిత్తూరు

ప్రతి రెండేళ్లకోసారి పోలీసుల ప్రపంచ స్థాయి టోర్నమెంట్లు జరుగుతాయి. వీటిలో అన్ని దేశాల పోలీసులు పాల్గొంటారు. ఒలింపిక్స్‌లో జరిగే అన్నిరకాల పోటీలూ ఇక్కడ నిర్వహిస్తారు. ముందుగా ఆయా దేశాల జాతీయ పోటీల్లో గెలుపొందిన వారిని ఎంపిక చేసి ఈ ప్రపంచ స్థాయి పోటీలకు సిఫార్సు చేస్తారు. ఇలా మన దేశం నుంచి అన్ని రకాల పోటీల్లో పాల్గొనేందుకు 116 మంది లాస్‌ఏంజిల్స్‌కు వెళ్లారు. వీరిలో టెన్నిస్ నుంచి మనదేశం నుంచి నలుగురు వెళ్లారు. వీరంతా 'టెన్నిస్ డబుల్స్'లో అమెరికా, బ్రెజిల్, జపాన్ వంటి దేశాల పోలీసు బృందాలతో తలపడ్డారు. ఫైనల్స్‌లో చండీగఢ్ ఎస్పీ ఆశిష్‌కుమార్‌తో కలిసి మన జిల్లా డీఎస్పీ రామ్‌కుమార్ హాంకాంగ్ పోలీసు క్రీడాకారుల బృందం 'చాన్, లేయ్'లను ఓడించారు. విజేతలుగా నిలిచారు. ఇద్దరూ బంగారు పతకాలను సాధించారు. ఈ ప్రపంచ స్థాయిపోటీలు లాస్‌ఏంజిల్స్‌లో జరగగా వివిధ దేశాల నుంచి 12వేల మంది పోలీసు క్రీడాకారులు పాల్గొనడం విశేషం.



మదనపల్లెలో ప్రజల సహకారంతో నిర్మించిన టూటౌన్ పోలీస్‌స్టేషన్

పాతికేళ్ల ప్రస్థానం..

క్రీడలతో పాటు వృత్తి జీవితంలోనూ ఎన్నో విజయాలను సాధించారు. క్రీడా కోటాలో 1991లో ఎస్సైగా ఉద్యోగాన్ని సంపాదించారు. మొదట మదనపల్లెలో ఎస్సైగా పనిచేసి గుర్తింపు తెచ్చుకున్నారు. 1996 జూన్14న మదనపల్లెలో భారీ అకాల వర్షాలు కురిశాయి. చుట్టూ ఉండే ఆరు చెరువులూ తెగిపోయాయి. వరదనీరు ఊరి మీద పడడంతో భారీ ప్రాణనష్టం జరిగింది. ఈ ప్రమాదంలో అధికారికంగా 29 మంది మరణించగా, అనధికారిక లెక్క ఎక్కువే. అప్పట్లో అక్కడ ఎస్సైగా పనిచేస్తున్న రామ్‌కుమార్ మేదరవీధిలో వరదనీటికి కొట్టుకుపోతున్న కొంతమంది ప్రాణాలను కాపాడారు. అప్పటి ఎస్పీతో పాటు పలువురు ఉన్నత స్థాయి అధికారులతో ప్రశంసలు అందుకున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడినందుకు అత్యంత ప్రతిష్ఠాత్మక 'ప్రై మినిస్టర్ మెడల్ ఫర్ లైఫ్ సేవింగ్' అవార్డును అందుకున్నారు. 1997లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన జన్మభూమి పిలుపును అందిపుచ్చుకుని వందశాతం ప్రజల భాగస్వామ్యంతో టూటౌన్ పోలీస్‌స్టేషన్‌ను నిర్మించారు. అప్పట్లోనే దీని నిర్మాణానికి రూ.30లక్షలు ఖర్చయిందంటే ప్రజల భాగస్వామ్యం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. నేటికీ ఆ స్టేషన్ జిల్లాలో ఓ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. 1999లో చెన్నైలోని తెలుగు అకాడమీ వారు ఉగాది పురస్కారాన్ని అందించారు. సీఐగా పదోన్నతి పొంది శ్రీకాళహస్తి, రేణిగుంట రూరల్ సర్కిళ్లలో పనిచేశారు. 'కౌంటర్ ఇంటెలిజెన్స్'లోనూ పనిచేశారు. రెండున్నరేళ్ల కిందట డీఎస్పీగా పదోన్నతి పొంది జిల్లా స్పెషల్ బ్రాంచిలో విధులు నిర్వర్తిస్తున్నారు.

ఆటలంటే ప్రాణం

పోలీసుశాఖలో ఉద్యోగం రాక ముందు నిత్యం టెన్నిస్ ఆడుతూ పలు అవార్డులు అందుకున్నారు. ఎస్సై ఉద్యోగం వచ్చిన తర్వాత పని ఒత్తిడి, బాధ్యత పెరగడంతో ఆటలకు దూరమయ్యారు. 2016 డిశంబర్‌లో చండీగఢ్‌లో జరిగిన 'ఆల్ ఇండియా పోలీస్ అండ్ లాన్ టెన్నిస్ ఛాంపియన్'లో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సారథిగా పాత్ర పోషించారు. అక్కడ విజయకేతనం ఎగరరేసి రాష్ట్రానికి బంగారు పతకాన్ని సాధించారు. జాతీయస్థాయి పోలీసు క్రీడా పోటీల్లో బంగారు పతకం రావడం అదే మొదటిసారి. ఇలా ఆయా రాష్ట్రాల్లో విజయం సాధించిన వారంతా (మనదేశం నుంచి 116 మంది) లాస్‌ఏంజిల్స్‌లో జరిగిన ప్రపంచస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. మనరాష్ట్రంలో టెన్నిస్ తరపున డీఎస్పీ రామ్‌కుమార్‌తో పాటు గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ కృష్ణ (అమరావతి) షూటింగ్‌లో, విజయవాడ సిటీ కానిస్టేబుల్ తులసి చైతన్య స్విమ్మింగ్‌లో బంగారు పతకాలను సాధించారు



చండీగఢ్ ఎస్పీ ఆశిష్‌కుమార్‌తో రామ్‌కుమార్

Downloaded from PaperBoy App https://goo.gl/yR3oFT

కుటుంబ నేపథ్యం

రామ్‌కుమార్ స్వస్థలం కడపజిల్లాలోని రాజంపేట. తల్లిదండ్రులు శ్రీరాములు నాయుడు, రాధ. తండ్రి ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. తల్లి గృహిణి. భార్య పద్మజ కూడా. కుమారుడు బాలాజీ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఈయన తన పదేళ్ల వయసు నుంచే టెన్నిస్ మీద మమకారం పెంచుకున్నారు. నిత్యం ఆ దిశగా సాధన చేసేవారు. దీంతో 8వ తరగతిలోనే కడపలోని ప్రభుత్వ క్రీడా వసతిగృహంలో సీటు సంపాదించారు. పదో తరగతి వరకు అక్కడే విద్యనభ్యసించారు. అనంతరం మద్రాసులో ఎంఏ వరకు చదువుకున్నారు. అక్కడ చదువుకుంటూనే టెన్నిస్‌లో శిక్షణ పొందారు.

మరిన్ని పతకాలు సాధిస్తా



క్రీడా కోటాలో నాకు పోలీసుశాఖలో ఉద్యోగం వచ్చింది. ఎప్పట్నుంచో ఈ శాఖకు ఏదో ఒకటి చేయాలనే కోరిక ఉండేది. విధి నిర్వహణలో పలుమార్లు ప్రశంసలు అందాయి. మదనపల్లెలో అకాల వర్షాలకు ప్రజలు చనిపోతుంటే కాపాడిన సంతృప్తి ఎన్నడూ రాదు. అక్కడే టూటౌన్ పోలీస్టేషన్ నిర్మించడానికి ప్రజల సహకారం మరువలేనిది. గతేడాది జాతీయస్థాయి పోటీల్లో, తాజాగా ప్రపంచస్థాయి పోటీల్లో రాష్ట్రానికి బంగారు పతకం తేవడం నా అదృష్టంగా భావిస్తున్నా. క్రీడల పట్ల మక్కువ తొలగిపోయేది కాదు. కొనసాగిస్తా. మరిన్ని పతకాలు సాధిస్తా.

- రామ్‌కుమార్, డీఎస్పీ, స్పెషల్ బ్రాంచి

చక్కని నేస్తం.. పచ్చని ప్రకృతే సమస్తం

ఉడతల్లాంటి బుడతల చేతుల్లోనే
మన భూమి భవిత... మానవ చరిత!
ప్రకృతిని మనం పాడు చేశాం..
పర్యావరణాన్ని పీల్చిపిప్పిగా మార్చాం..
పుడమి తల్లి గుండెల్లో
'గ్లోబల్ వార్మింగ్' మంటలు రేపాం
'గ్రీస్ హౌస్' వాయువులతో
ఉక్కిరి బిక్కిరి చేశాం..
'ఓజోన్' పొరకు చిల్లు పెట్టాం...
భూమాత గుండెలకే విల్లు గురిపెట్టాం!
ఎన్నో జీవరాశుల్ని నాశనం చేశాం
ఇప్పటికైనా కనులు తెరిస్తేనే మనం..
చక్కదిద్దుకుంటేనే రేపటి తరం...
పదండి ఇప్పటికైనా..
జీవావరణం అంటే తెలుసుకుందాం...
లేవండి ఇకనైనా...
పర్యావరణ పరిరక్షణకు పూనుకుందాం...

- న్యూస్‌టుడే, యాదమరి

ఉపాధ్యాయుడు రచించిన జీవవైవిధ్యం.. మన వారసత్వం పుస్తకం



- జీవ వైవిధ్యంపై చిన్నారుల కోసం పుస్తకం రాసిన ఉపాధ్యాయుడు
- జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రచురణ

నేడు ఏ పత్రిక తిరగేసినా.. ఏ టీవీ ఛానల్ పెట్టినా.. మండుతున్న ఎండలు.. సెగలు.. పర్యావరణ హననంపైనే కథనాలు. ప్రస్తుతం ప్రపంచం యావత్తు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు.. 'జీవ వైవిధ్యం.. పర్యావరణ పరిరక్షణ'. ప్రపంచీకరణ నేపథ్యంలో భూమిపై జీవిస్తున్న కోట్ల జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. మానవుడి అత్యాశ, స్వార్థం, పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యం... వంటి కారణాలతో ఎన్నో జీవులు అంతరించిపోతున్నాయి. ఈ ప్రభావం మానవులపై పడుతోంది. పరిస్థితి ఇలానే కొనసాగితే భావిపౌరులకు ఇప్పుడున్న వనరుల్లో చాలా వరకు అందుబాటులో ఉండని దుస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో జీవవైవిధ్యం-పర్యావరణ పరిరక్షణపై చిన్నారులకు అవగాహన కల్పించడానికి ఓ ఉపాధ్యాయుడు నడుం బిగించాడు. అయిదేళ్లుగా పాఠశాలల్లో జీవవైవిధ్యంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. మండల, జిల్లా, రాష్ట్రం, జాతీయ స్థాయిలో ఆయన ప్రదర్శనలు మన్నలు అందుకున్నాయి. తాజాగా జీవవైవిధ్యంపై సామాన్య విద్యార్థులకు అర్థమయ్యేలా, వారి మనస్సుల్లో నాటుకొనేలా ఓ ప్రయత్నం చేశారు. 'జీవవైవిధ్యం-మన వారసత్వం' పుస్తకాన్ని రచించారు. జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో దీన్ని ఇటీవల ప్రచురించి అందుబాటులోకి తెచ్చారు.

జీవవైవిధ్యం, మొక్కల పెంపకంపై పోరాడుతున్న స్ఫూర్తిదాయక వ్యక్తుల విజయగాథలు





వృత్తిగా.. ప్రవృత్తిగా..

'ఈ ప్రపంచం ప్రతి ఒకరి అవసరాలను తీర్చుగలదు కానీ దురాశను తీర్చడం మాత్రం సాధ్యం కాదు' అన్న మహాత్మాగాంధీ మాటలను పుస్తకం మొదటి పేజీలో ప్రచురించి విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేలా తీర్చిదిద్దారు సుధాకర్. ఈయన యాదమరి మండలంలోని 70కొత్తపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. పత్రికల్లో, పుస్తకాల్లో వచ్చిన చిన్నచిన్న కథనాలతో విద్యార్థులకు జీవవైవిధ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. గతంలో హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి జీవవైవిధ్య సదస్సు జరిగింది. ఈ స్ఫూర్తితో జీవవైవిధ్యం-పర్యావరణ పరిరక్షణపై గోడపత్రికలు, బ్యానర్లు, చిన్నపాటి కరపత్రాలు రూపొందించారు. వీటిని మండలంలోని పాఠశాలల్లో ప్రదర్శించడం, జనవిజ్ఞాన వేదిక తోడుగా అవగాహన సదస్సులను నిర్వహించడం ప్రారంభించారు. సదస్సులకు స్పందన రావడంతో రాష్ట్రంలోని పలు జిల్లాలోనూ సదస్సులను నిర్వహించి ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఇదే స్ఫూర్తితో దక్షిణభారత స్థాయి సదస్సుల్లోనూ అవకాశం వచ్చింది. ఈ క్రమంలో విద్యార్థులకు జీవవైవిధ్యంపై మరింత సమాచారం అందించాలనే ఆలోచన వచ్చింది. అందులో భాగంగానే ఈ పుస్తకం రచించారు.

చిన్న ప్రయత్నం

జీవవైవిధ్యం-పర్యావరణ పరిరక్షణ గాడి తప్పడంతో ప్రపంచ దేశాలు ఇప్పటికే పలు విపత్తులను ఎదుర్కొంటున్నాయి. ప్రకృతి ఎప్పటికప్పుడు అనేక రూపాల్లో మానవులకు గుణపాఠాలు చెబుతున్నాయి. ఇదే అంశాలపై విద్యార్థులకు చిన్నతనం నుంచే అవగాహన కల్పించడం ఎంతో అవసరం. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ జీవవైవిధ్య సదస్సులో చర్చకు వచ్చిన అంశాలు నాలో ఆలోచనలు రేకెత్తించాయి. అప్పటి నుంచే జీవవైవిధ్యంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా. తాజాగా విద్యార్థులకు అర్థమయ్యేలా మరింత సమాచారాన్ని అందుబాటులోకి తేచ్చే చిన్న ప్రయత్నమే ఈ 'జీవవైవిధ్యం-మన వారసత్వం' పుస్తకం.



- జి.సుధాకర్, ఉపాధ్యాయుడు, 70కొత్తపల్లె, యాదమరి మండలం

మమత.. గిరి ఘనత

- జిమ్నాస్టిక్స్‌లో రాష్ట్ర స్థాయిలో స్వర్ణపతకం
- సత్తా చాటిన గిరిజన కూలీ బిడ్డ

అక్షరజ్ఞానం లేదు.. వాళ్లకు తెలిసిందల్లా.. రోజంతా రెక్కలు ముక్కలు చేసి శ్రమించడం.. వచ్చిన దాంతో పూట గడుపుకోవడం.. తాము పడుతున్న కష్టాలు పిల్లలు పడకూడదని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో చేర్పించి చదివిస్తున్నారు. అమ్మానాన్నలు పడుతున్న శ్రమను గుర్తించిన తనయ.. తమదైన రీతిలో గుర్తింపును తీసుకువచ్చి.. తల్లిదండ్రుల కష్టాలకు బాసటగా నిలవాలని సంకల్పించింది. పాఠశాలలో ఇచ్చే శిక్షణతో పాటు.. ఉన్నత స్థాయికి చేరాలన్న ఆమె అకుంఠిత దీక్ష.. ఆ అమ్మాయిని రాష్ట్ర స్థాయిలో స్వర్ణ పతకం సాధించే స్థాయికి తీసుకెళ్లింది. జిమ్నాస్టిక్స్ జాతీయ స్థాయి పోటీల్లో జిల్లా నుంచి తనకంటూ స్థానం సంపాదించుకుని అలుపెరగని శిక్షణతో.. మరింతగా దూసుకెళ్తోంది.. శ్రీకాళహస్తి గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థిని మమత. ఓ వైపు తల్లిదండ్రుల కలలు.. మరో వైపున పాఠశాల నిర్వాహకుల ఆశలను గుర్తించి తనదైన రీతిలో ఘనతగా ముందుకెళ్తోంది.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

జిమ్నాస్టిక్స్ అంటే.. చటుక్కన గుర్తొచ్చే పేరు.. దీపాకర్మాకర్. ఈ త్రిపుర యువతి.. నేటి తరం ఎందరో జిమ్నాస్టిక్స్ క్రీడాకారులకు ఆదర్శమనే చెప్పాలి. ఎందుకంటే.. 2016లో రియో ఒలింపిక్స్‌లో జిమ్నాస్టిక్ క్రీడల్లో అర్హత సాధించిన భారతీయ తొలి క్రీడాకారిణిగా దీపా సత్తాను చాటారు. ఒలింపిక్స్ పోటీల్లో.. త్రుటిలో పతకాన్ని జారవిడుచుకుని నాల్గో స్థానంలో నిలబడినా.. యావత్తు భారతావని ప్రజలకు గర్వకారణంగా నిలిచారు. 2015 కామన్‌వెల్త్ క్రీడల్లో కాంస్య పతకం సాధించిన ఈమె.. స్ఫూర్తిగా ప్రస్తుతం నేటి యువత కూడా జిమ్నాస్టిక్స్‌లో తమదైన రీతిలో గుర్తింపును చాటాలన్న దిశగా అడుగులు వేస్తోంది. ఈ పోటీల్లో రాణించడం అంత తేలికైన పని కాదు. కఠోర శ్రమ.. నిరంతర శిక్షణ.. ఈ రెంటికి మించిన మెండైన ఆత్మవిశ్వాసం ఉంటే తప్ప.. విజేతగా నిలిచే అవకాశముండదు. కేవీబీపురం మండలంలోని కొండ కోనలకు దగ్గరగా ఉన్న పవనివారి కండ్రిగకు చెందిన చిన్నయ్య, లక్ష్మీదేవిల కుమార్తె మమత శ్రీకాళహస్తిలోని ఎన్టీఆర్‌నగర్ వద్ద ఉన్న గిరిజన సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులిద్దరూ వ్యవసాయ కూలీలే. పేదింటి బిడ్డయినా.. అటు చదువులోనూ.. ఇటు క్రీడల్లోనూ రాణిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందుతోంది.



దేశయువతకు స్ఫూర్తిగా నిలిచిన దీపాకర్మాకర్



జిమ్నాస్టిక్స్‌లో కష్టమైన ప్రదర్శన చేస్తున్న మమత →

కన్నీళ్లు దిగమింగి..

ప్రస్తుతమున్న పోటీ ప్రపంచంలో చదువొక్కటే చాలదు. దానికి తోడు మరేదైనా ఉండాలని.. ఐదో తరగతిలో చేరేటప్పుడే క్రీడల్లో రాణిస్తూ వచ్చింది. పరుగుపందెం, కబడ్డీ తదితర క్రీడల్లో పట్టు సాధిస్తూ వచ్చిన మమత.. జిమ్నాస్టిక్స్‌లోనూ ఆసక్తిని చూపుతూ వచ్చింది. అదే సమయంలో ఇక్కడి పాఠశాల పర్యవేక్షకులు ద్వారకానాథ్‌రెడ్డి.. పిల్లలకు యోగా, కరాటే, జిమ్నాస్టిక్స్‌లలో మరింత శిక్షణ ఇప్పించాలని సంకల్పించి ఆ బాధ్యతను వెంకటయ్య మాస్టర్‌కు అప్పగించారు. ఈ శిక్షణలో శరీరాన్ని ఏ విధంగా వీలైతే.. ఆ విధంగా వంచాల్సి వచ్చినప్పుడు ఒక్కోమారు కన్నీళ్లు పొంగి పొర్లేవి. అంత కష్టమైనా.. నేర్చుకోవాలన్న తపన.. కష్టమైనా ఇష్టంగా నేర్చుకుంటేనే వస్తుందన్న మాస్టార్ మాటలు.. మమతను లక్ష్యసాధన వైపునకు నడిపించాయి. తొలుత యోగ విద్యను నేర్చుకుంటూ.. ప్రస్తుతం జిమ్నాస్టిక్స్ జాతీయ స్థాయి పోటీల్లో.. రాష్ట్రం తరపున పాల్గొనే అవకాశాన్ని అందిపుచ్చుకుంది.

ఆత్మవిశ్వాసంతోనే..

ఏదైనా సాధించాలన్న తపన.. తోటి విద్యార్థుల్లోకి మేటిగా ఉన్న అకుంఠిత దీక్ష. మమతను లక్ష్యసాధన దిశగా నడిపించాయి. రోజూ పాఠశాల ప్రాంగణంలో శిక్షణ సమయంలో కష్టమైన విన్యాసాలను కూడా ఒక్కసారిగా కాకుండా.. నాలుగైదు దఫాలు చేస్తూ ప్రదర్శించడం అలవాటుగా చేసుకుంది. పట్టణంలోని శ్రీకాళహస్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7న నిర్వహించిన జిల్లా స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలకు పాఠశాల నుంచి అండర్-14 విభాగం తరపున హాజరైంది. తొలి రౌండ్ నుంచి.. అద్భుత విన్యాసంతో రాణిస్తూ వచ్చింది. మమతతో పాటు ఇదే పాఠశాల నుంచి వెళ్లిన పదోతరగతి విద్యార్థి మునీశ్వరి, ఏడో తరగతి విద్యార్థి గాయత్రి, తొమ్మిదో తరగతి విద్యార్థులు హేమలత, హేమమాలిని స్వర్ణ పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కాకినాడలోని జేఎన్‌టీయూ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో.. శ్రీకాళహస్తి గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన మమత మాత్రం.. అత్యుత్తమ ప్రతిభను, ప్రదర్శనను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడల విభాగం కార్యదర్శి రామారావు, జిల్లా విభాగం కార్యదర్శి శివకుమార్ చేతుల మీదుగా ఇటీవల రాష్ట్ర స్థాయి పతకాన్ని అందుకుంది. త్వరలో హైదరాబాదులో నిర్వహించే జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొనుంది. శ్రీకాళహస్తి క్రీడా ఖ్యాతిని మరింతగా విస్తరించేలా విజయం సాధించాలని ఆశిద్దాం.



మమతతో పాటు జిల్లా స్థాయి పోటీల్లో రాణించిన గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు

ప్రోత్సహిస్తే.. పోరాడుతా..

మేము గిరిజనులం. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. జిమ్నాస్టిక్స్ ప్రదర్శన అన్నది.. కాస్తంత ఖరీదైన క్రీడ. ఇందుకు అవసరమైన దుస్తులు కొనుగోలు చేయాలంటే వేలాది రూపాయలు వ్యయం చేయాల్సిన పరిస్థితి. ఇప్పటికే పాఠశాల పరంగా నాకు కావాల్సిన వసతులు ప్రిన్సిపల్ ద్వారకానాథ్‌రెడ్డి కల్పిస్తున్నారు. ఇక శిక్షణ పరంగా అవసరమైన మెలకువలను జిమ్నాస్టిక్ మాస్టార్ వెంకటయ్య నేర్పుతున్నారు. వీరిద్దరి పర్యవేక్షణలో ప్రస్తుతం జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నా. నా ఆర్థిక పరిస్థితిని గుర్తించి జిల్లా పాలనాధికారి, జిల్లా క్రీడావిభాగం వారు నాకు అవసరమైన దుస్తులు తీసిస్తే మరింత ఉత్సాహంగా పాల్గొంటా. శక్తివంచన లేకుండా శ్రమించి జాతీయ స్థాయిలోనూ విజయకేతనం ఎగురవేసేందుకు ప్రయత్నిస్తా. అంతేకాదు.. రానున్న రోజుల్లో మంచి క్రీడాకారిణిగా శ్రీకాళహస్తికి ఖ్యాతిని తీసుకురావడమే లక్ష్యం.

- మమత, జిమ్నాస్టిక్స్ క్రీడాకారిణి, శ్రీకాళహస్తి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల





అడవిలో నడక.. ఆరోగ్యం వెనుక

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చిత్తూరు నగరంలో అడవి అంతర్భాగమైంది. ఏపుగా పెరిగిన ఎర్రచందనం వృక్షాలతో అల్లుకుని చిట్టడవిని తలపిస్తోంది. చిత్తూరు అటవీ శాఖ అధికారులు ఈ చిట్టడవిని నగర వనంగా తీర్చిదిద్దారు. దాదాపు 400 ఎకరాల్లో విస్తరించిన ఈ అడవిలో 30 కిలో మీటర్ల మేర దారులు ఏర్పాటుచేసి అందులోకి నగర వాసులను అనుమతిస్తున్నారు. దీంతో ఈ అడవిలో నగరవాసులు ఆరోగ్యంతో పాటు ప్రత్యేక అనుభూతి పొందుతున్నారు. - ఈనాడు, చిత్తూరు



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

విద్యుదాఘాతంతో విద్యార్థి దుర్మరణం

తల్లికష్టం తగ్గించబోయి.. తనువు చాలించాడు

తిరువట్యం (నారాయణవనం), న్యూస్‌టుడే: అమ్మకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆమెకు కష్టం తగ్గించబోయి గేదెలను తోలుకుని వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన విద్యార్థి మంగళవారం విద్యుదాఘాతానికి బలయ్యాడు. తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటూ నిత్యం చదువులమ్మ ఒడిలో ఓలలాడే బాలుడు తెలియనితనంతో గేదెను కాపాడబోయి మృత్యు ఒడిలోకి చేరాడు. స్థానికుల కథనం ప్రకారం... నారాయణవనం మండలం తిరువట్యం దళితవాడకు చెందిన వీరాస్వామి (యాకోబ్), లక్ష్మీ దంపతులకు కుమారుడు జాన్ (14), కుమార్తె ఆశ ఉన్నారు. కుమారుడు జాన్ నారాయణవనం బాలుర ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. తల్లి లక్ష్మీకి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో మంగళవారం విద్యార్థి అతను పాఠశాలకు సెలవుపెట్టి గేదెలు తోలుకుని వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాడు. పొలం వద్ద ఓ విద్యుత్ స్తంభానికి ఆధారంగా ఏర్పాటు చేసిన స్టే తీగకు గేదె కొమ్ము తగులుకొన్నాయి. దీనిని గమనించని అతను గేదెను అక్కడి నుంచి విడిపించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో స్టే తీగకు పింగాణి బౌల్ లేకపోవడంతో విద్యుత్ సరఫరా అవుతోంది. తీగకు తగిలి విద్యుదాఘాతంతో విద్యార్థి జాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. గేదె కూడా చనిపోయింది. కొడుకును విద్యుత్ తీగ రూపంలో మృత్యువు కబళించడంతో విద్యార్థిని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. విద్యుత్‌శాఖ ఏడీ వెంకటరమణ, ఏఈ వెంకటము ప్రమాదసంఘటన స్థలాన్ని పరిశీలించారు. స్టే తీగకు మధ్యలో పింగాణి బౌల్ ఏర్పాటు చేయనందువలనే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా గుర్తించారు.

అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం

విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతోనే విద్యుదాఘాతం జరిగి విద్యార్థి జాన్‌తో పాటు గేదె మృతి చెందిందని స్థానికులు వెల్లడించారు. సాధారణంగా విద్యుత్ స్తంభానికి ఆధారంగా భూమిలో నుంచి మరో తీగ (స్టే వైరు)ను ఏర్పాటు చేసే సమయంలో తీగ మధ్య భాగంలో పింగాణి కప్పును ఏర్పాటు చేస్తారు. ఇక్కడ ఎటువంటి పింగాణి కప్పును ఏర్పాటుచేయకుండానే స్తంభానికి ఆధారంగా భూమి లోపలి నుంచి తీగను అమర్చారు. దీంతో గేదె కొమ్ములు స్తంభానికి ఆధారంగా ఏర్పాటు చేసిన తీగకు తగులుకోవడంతో దాన్ని విడిపించే ప్రయత్నంలో విద్యార్థి జాన్ అటు ఇటూ ఊపాడు. ఈ క్రమంలో స్టే తీగకు విద్యుత్ సరఫరా అయి అతని ప్రాణాలు పోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు.

నిరసనగా రాస్తారోకో

విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థి జాన్ మృత్యువాతపడ్డాడని ఆరోపిస్తూ తిరువట్యం దళితవాడ గ్రామస్థులు మంగళవారం సాయంత్రం తిరుపతి-చెన్నై జాతీయరహదారిపై రాస్తారోకో చేశారు. . పుత్తూరు డీఎస్పీ నాగభూషణం బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.



సంఘటనా స్థలంలో మృతి చెందిన గేదె



ప్రమాదానికి కారణమైన విద్యుత్ స్తంభాన్ని పరిశీలిస్తున్న ఏడీ వెంకటరమణ తదితరులు

సుమో.. ద్విచక్రవాహనం ఢీ

యువకుడి దుర్మరణం

పెనుమూరు, న్యూస్‌టుడే: పెనుమూరు-చిత్తూరు మార్గంలో దొడ్ల డెయిరీ సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. చిత్తూరు మురకంబట్టు సమీపంలోని కోడిగుట్ట ప్రాంతానికి చెందిన యువకుడు యోగానంద(23) పని మీద పెనుమూరుకు వచ్చాడు. అక్కడి నుంచి తన ద్విచక్రవాహనంలో చిత్తూరు వైపు వెళుతున్నాడు. అదే సమయంలో శ్రీరంగరాజపురం మండలం కొత్తపల్లెమిట్ట సమీపంలోని కొటార్లపల్లె గ్రామానికి చెందిన సుమో చిత్తూరు నుంచి పెనుమూరుకు వస్తోంది. రెండు వాహనాలు వేగంగా వచ్చి ఢీకొన్నాయి. దీంతో యోగానంద ఎగిరి సుమారు 30అడుగుల దూరంలో పడ్డాడు. తల, శరీరంపై తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటనలో ద్విచక్రవాహనం ముందుభాగం పూర్తిగా ధ్వంసమయింది. సుమో అక్కడి నుంచి సుమారు వంద అడుగుల దూరం వచ్చి ఆగింది. దీని ముందుభాగం దెబ్బతింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు సేకరించారు. చరవాణి ఆధారంగా మృతుని వివరాలు తెలుసుకుని కుటుంబసభ్యులకు సమాచారమందించారు. మృతుని బంధువులు అక్కడికి చేరుకుని బోరున విలపించారు. ఎస్సై శివాంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన యోగానంద



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన ద్విచక్రవాహనం

మురుగు కాల్వలో పడి వ్యక్తి మృతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: మురుగు కాల్వలో పడి వ్యక్తిమృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈస్ట్ ఎస్‌ఐ ఈశ్వరయ్య తెలిపిన వివరాలమేరకు.. స్థానిక గాంధీపురానికి చెందిన మాతయ్య(55) ఆదివారం రాత్రి వర్షం కురుస్తున్న సమయంలో డీఆర్‌మహల్ రోడ్డులోని తితిదే రెండో సత్రాల వద్ద ఉన్న కాలువలో పడిపోయాడు. గుర్తించని కుటుంబసభ్యులు అతని కోసం రెండు రోజులుగా వెతికారు. ఎంతకీ కనపడకపోవడంతో ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. డీఆర్‌మహల్ ఎదురుగా ఉన్న కాలువలో మాతయ్య మృతదేహం మంగళవారం బయటపడింది. గుర్తించిన కుటుంబ సభ్యులు ఈస్ట్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం ఎస్వీ వైద్యకళాశాలకు తరలించి.. కేసు నమోదు చేశారు.

మార్కెట్‌కు రెండురోజులు సెలవు

మదనపల్లె(గ్రామీణ), న్యూస్‌టుడే: టమోటా మార్కెట్‌కు రెండురోజుల పాటు సెలవు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యదర్శి సుబ్బరాఘవరాజుపేర్కొన్నారు. ఈ నెల శుక్రవారం 25వ తేది వినాయకచవితి పండుగను, వచ్చే సెప్టెంబరు 2వ తేది బక్రిద్ పండుగను పురస్కరించుకుని సెలవు ప్రకటించామన్నారు. ఆయా తేదీల్లో వ్యాపార లావాదేవీలు నిర్వహించనందున.. ఆయా పండుగలకు ముందురోజు రాత్రి నుంచి మార్కెట్ ఉండదన్నారు. దీన్ని గుర్తించి ఆరోజు రాత్రికి మార్కెట్‌కు టమోటాలను తీసుకురావద్దని రైతులకు సూచించారు. మళ్లీ మరుసటి రోజునుంచి మార్కెట్ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: నగరంలో విద్యుదాఘాతంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈస్ట్ పోలీసులు తెలిపిన వివరాలమేరకు.. స్థానిక బండ్లవీధిలో నివాసం ఉంటున్న డి.సుబ్రహ్మణ్యం(38) ప్రైవేటు సంస్థలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం ఇంటి మిద్దెపైన దుస్తులు ఆరేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్‌తీగలు తగలడంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే సమాచారం అందుకున్న ఈస్ట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం ఎస్వీ వైద్యకళాశాలకు తరలించి.. ప్రమాదంపై కేసు నమోదు చేశారు.



మృతుడు సుబ్రహ్మణ్యం

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్‌పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ముద్దుగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడొ చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

SVBC — ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలిమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

HBO — ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, **మధ్యాహ్నం:** 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, **సాయంత్రం:** 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, **రాత్రి:** 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT


ఆకట్టుకున్న సేవగాళ్ల విన్యాసాలు


కర్ణాటక కళాకారుల పూజకునిత నృత్యం


జానపద ఉత్సవాల్లో సంగటి ముద్దలుచేస్తున్న మహిళలు


జానపద ఉత్సవాల్లో కేరళ అమ్మాయిల కర్రసాము

అంబరాన్నంటిన జానపద సంబరాలు

ద్రవిడలో హోరెత్తిన కళాప్రదర్శనలు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఏటా ప్రపంచ జానపద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. వర్సిటీలోని జానపద, గిరిజన అధ్యయనశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉద్యోగులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా ఉత్సవాలను చేసుకున్నారు. వర్సిటీ ప్రధానద్వారం వద్ద నుంచి వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఈడిగ సత్యనారాయణ, అధికారులు, ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా దేశిసిరి ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం జరిగిన కోలాటలు, సేవగాళ్ల ఆటలు అలరించాయి. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కళాకారులు ప్రదర్శించిన పూజకునిత నృత్యం అందరి మన్నలు అందుకుంది. కేరళ కళాకారుల బృందం కర్రసాము, కత్తిసాము ప్రదర్శించింది. విన్యాసాలను తిలకించేందుకు విద్యార్థులు, ఉద్యోగులు తరలివచ్చారు. వర్సిటీ దూరవిద్య విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు దుర్యోధనుడిగా పలువురు ఉద్యోగులు పాండవులు, కౌరవుల వేషధారణలతో ద్రౌపది వస్త్రాపహరణం నాటకాన్ని ప్రదర్శించారు. గుడుపల్లె మండలం చీకటిపల్లెకు చెందిన కేశవమూర్తి భాగవతార్ కన్నడం, తమిళం, ఆంగ్లం, తెలుగు భాషల్లో హరికథతో అకట్టుకున్నాడు. జానపద ఉత్సవాల్లో కళలను ప్రదర్శించిన కళాకారులను వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఈడిగ సత్యనారాయణ, రెక్టార్ ఆచార్య బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య తిరుపతిరావు శాలువ, పూలమాలలతో సత్కరించారు. జానపద గిరిజన అధ్యయన శాఖాధిపతి ఆచార్య ఎం.ఎన్.వెంకటేశ, ఆచార్య సుబ్బాచ్చారి, ప్రొఫెసర్ శ్యామల, అసిస్టెంట్ ప్రొఫెసర్ మణెప్పతోపాటు వర్సిటీ ఉద్యోగులు ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

- సంస్థను నిర్వీర్యం చేస్తే ఉద్యమాలు
- ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మాకర్

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, లేని పక్షంలో సంస్థకు రాయితీలు కల్పించి, బకాయిలు చెల్లించి ప్రజా రవాణాను మరింత బలోపేతం చేయాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పద్మాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరుపతి బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్యభవన్‌లో తిరుపతి డివిజన్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో నియంతృత్వ ధోరణులు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ముఖ్యమంత్రి అమరావతి తప్ప ప్రజా రవాణాను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రవాణాశాఖ మంత్రి అచ్చెన్నాయుడు వచ్చిన తరువాత ప్రయివేటు రవాణా సంస్థల హవా పెరుగుతున్నట్లు చెప్పారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆరోపించారు. ఆర్టీసీకి నష్టాలు రావడానికి ప్రభుత్వ, యాజమాన్య విధానాలే కారణమని అన్నారు. నష్టాల పేరుతో ఆర్టీసీ యాజమాన్యం రాష్ట్రంలో 1200 తెలుగు వెలుగు సర్వీసులను తగ్గించడం, వన్‌మ్యాన్ సర్వీసులను నడపుతూ ఉద్యోగులను తగ్గించడం దారుణమన్నారు. సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అవుల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ బుధవారం చిత్తూరు డివిజన్ సమావేశాన్ని చిత్తూరులోని వన్నెకులక్షత్రియ కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు ఈఆర్.కుమార్, సీవీ.మురళీ, జోనల్ కార్యదర్శి శామ్యూల్‌బాబు, జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీహెచ్.హరిబాబు, రీజినల్ ఇన్‌ఛార్జి కార్యదర్శి సత్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు దేవరాజులు, రీజినల్ ముఖ్య ఉపాధ్యక్షులు ఎన్.పురుషోత్తం, నాదముని, తిరుపతి డివిజన్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు, గ్యారేజీ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మాకర్

ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించండి

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : జిల్లాలోని రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న కోరారు. మంగళవారం రాత్రి జిల్లా సచివాలయంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. జిల్లాలోని రైతులు సంపూర్ణ ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపించేలా చూడాలన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో రైతులకు చైతన్యం కల్పించాలన్నారు. పట్టుపరిశ్రమలను అభివృద్ధి చేయడంలో భాగంగా యంత్రసామగ్రిని 75శాతం రాయితీతో అందిస్తున్నట్లు వివరించారు. ఉద్యానవన పంటలను విస్తరించాలన్నారు. శాఖలకు నిర్దేశించిన మేర లక్ష్యాలను సాధించేలా అధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో జేసీ-2 చంద్రమౌళి, శిక్షణ కలెక్టరు కీర్తి, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల జేడీలు విజయకుమార్, వెంకట్రావు, దేవకుమార్, డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

భారతీయ ప్రాచీన కళ హరికథ

ముగిసిన ఆదిభట్ల జయంతి ఉత్సవాలు

తిరుపతి(సాంస్కృతికం), న్యూస్‌టుడే: భారతదేశంలోనే ప్రాచీనమైన కళ హరికథ అని ప్రముఖ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ కృష్ణప్రశాంతి పేర్కొన్నారు. నగరంలోని మహతి కళాక్షేత్రంలో మూడురోజుల పాటు జరిగిన హరికథ పితామహుడు శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు 153వ జయంతి ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ పండితులకు, సామాన్యులకు చక్కగా అర్థమయ్యే కళారూపం హరికథ అని అన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా ప్రవీణులైన ఆదిభట్ల మాతృభాష అయిన తెలుగులోనే హరికథకు జీవం పోశారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గుంటూరుకు చెందిన మోదుగుల రవికృష్ణ 'నా యెరుక' అనే అంశంపై పత్ర సమర్పణ చేసి, నారాయణదాస జీవితంలోని కీలక ఘట్టాలను వివరించారు. అనంతరం విశాఖకు చెందిన కె.జేజి నారాయణ హరికథ గానం చేశారు. కార్యక్రమంలో ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపల్ వైవీఎస్ పద్మావతి, హరికథ విభాగాధిపతి ఎంవీ సింహాచలశాస్త్రి, హరికథ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, నగరవాసులు తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న డాక్టర్ కృష్ణప్రశాంతి


హరికథ గానం చేస్తున్న మోదుగుల రవికృష్ణ

పిల్లలందరికీ ఎం.ఆర్ టీకాలు అందించండి

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే : తట్టు, రుబెల్లా నివారణ కోసం పిల్లలందరికీ ఎం.ఆర్ టీకాలను వేయించాలని ఏపీవీవీపీ డిప్యూటీ కమిషనరు విజయలక్ష్మీ అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆమె అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అర్హులైన పిల్లలందరికీ టీకా అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఎం.ఆర్ వ్యాక్సిన్ వృథా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెరగాలని, సంబంధిత వైద్యాధికారులు వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజల్లో అవగాహన తీసుకురావాలని తెలిపారు. కొన్ని 24 గంటల పీహెచ్‌సీలలో ప్రసవాల సంఖ్య తగ్గుతున్నాయని అలాంటి ప్రాంతాల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. హై-రిస్కు కేసులు వస్తే.. పెద్దాసుపత్రికి సిఫార్సు చేయాలని సూచించారు. గర్భిణులు, శిశువులకు అందించే సేవలను నమోదు చేసి.. ఎప్పటికప్పుడు వివరాలను పొందుపరచాలని చెప్పారు. చంద్రన్న సంచార చికిత్స వాహనాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మందులను అందించాలన్నారు. 108 అంబులెన్సు సేవలను ప్రజలు వినియోగించుకునేలా సేవలు అందించాలన్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి విజయగౌరీ, జిల్లా ఆస్పత్రుల సేవల సమన్వయాధికారిణి సరళమ్మ, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి అరుణసులోచనదేవి, డిప్యూటీ డెమో నిర్మల, తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న విజయలక్ష్మీ

పదోతరగతి

సాంఘికశాస్త్రం

ప్రతిభ

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. 8°4' – 37°6' ఉత్తర అక్షాంశాలు, 68°7' – 97°25' తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.


ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?

జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.


ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.



జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఉద్యోగాలు



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
✦ వ్యవధి: ఏడాది.
✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
✦ స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు

చివరి తేది: **31 ఆగస్టు**
వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటిస్ - 80, టెక్నీషియన్ అప్రెంటిస్ - 59)
✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేది: **2 సెప్టెంబరు**
✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 32.
✦ రిజిస్ట్రార్ - 1.
✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
✦ జూనియర్ ఇంజినీర్ - 3. ✦ స్టాఫ్ నర్స్ - 4
✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..
www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*
★ ఇస్రోలో అప్రెంటీస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*
★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: *15 సెప్టెంబరు*
★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: *4 సెప్టెంబరు*

ప్రతిభ

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 15116
✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
✦ పట్వారీ - 140
✦ లీగల్ అసిస్టెంట్ - 13
✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
✦ ప్రైమరీ టీచర్ - 4366
✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
✦ డ్రాయింగ్ టీచర్ - 295
✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
✦ మ్యూజిక్ టీచర్ - 46
✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేది: **15 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.


✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: 12 సెప్టెంబరు
✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోకమంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి). అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి. లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.
✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.
✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: **29 సెప్టెంబరు**
✦ **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేది: **29 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✦ చివరి తేది: **4 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **dme.ap.nic.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ మొత్తం ఖాళీలు: 16
✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేది: **31 ఆగస్టు**
వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✦ ఖాళీలు: 36
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీజీడీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేది: **6 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

✦ సీట్ల సంఖ్య: 23.
✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
✦ పరీక్ష తేది: 18 సెప్టెంబరు

✦ చివరి తేది: 31 ఆగస్టు
వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

హాయ్! బుజ్జీ!!



2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶▶ సరే కిట్టూ. బైబై మరి!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!



టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?
బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం



టీచర్: రామూ! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?
రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు ☐☐
2. Beatలో తిను ☐☐☐
3. Teamలో తేనీరు ☐☐☐
4. Stageలో వయసు ☐☐☐
5. Priceలో మంచు ☐☐☐
6. Partలో కళ ☐☐☐
7. Phoneలో ఒకటి ☐☐☐
8. Earthలో చెవి ☐☐☐

- ఎస్. మణెమ్మ, కాజీపేట

పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి



చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

జవాబులు: బొమ్మలో ఉన్నవి: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పది కప్పలూ ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X



ఉద్యానపంటల సాగును విస్తరించాలి

ఏపీఎంఐపీ పీడీ విద్యాశంకర్



సదస్సులో మాట్లాడుతున్న ఏపీఎంఐపీ పీడీ విద్యాశంకర్

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : అన్నదాతలకు తక్కువ పెట్టుబడులతో అధిక ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటల సాగు విస్తరణ, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పనకు చర్యలు చేపట్టాలని సూక్ష్మనీటిసాగు పథకం పథక సంచాలకులు విద్యాశంకర్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయంలో మంగళవారం ఉద్యాన శాఖ, సూక్ష్మనీటిసాగు శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన పంటల విస్తరణ-ఎగుమతులు-మార్కెటింగ్ అవకాశాలపై పండ్ల గుజ్జు పరిశ్రమల ప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారులతో సదస్సు జరిగింది. పీడీ మాట్లాడుతూ జిల్లాను ఉద్యాన హబ్‌గా తీర్చుదిద్దడమే లక్ష్యంగా ఉద్యాన పంటల విస్తరణకు చర్యలు చేపట్టామన్నారు. రైతులకు ఏ పంట సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుంది..? మార్కెటింగ్, ప్రాసెసింగ్, ప్రస్తుతం పండ్ల ఉత్పత్తుల దిగుబడులు, ఎంత ప్రాసెసింగ్ జరుగుతున్నది..? గిట్టుబాటు ధర కల్పనకు అనుసరించాల్సిన ప్రణాళికల రూపకల్పనే సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు. ఉద్యాన శాఖ ఉపసంచాలకులు సరస్వతి మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో 40 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల సాగును విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సాగులో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించినప్పుడే రైతులకు ఆదాయం సమకూరుతుందని, ఈ దిశగా క్షేత్ర స్థాయిలో ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు వివరించనున్నామన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల నుంచి పంట ఉత్పత్తుల కొనుగోలుకు ప్రాసెసింగ్ ప్రతినిధులు సహకరించాలన్నారు. ఎఫ్‌పీవోలకు ఉద్యాన శాఖచే ప్రోత్సాహక రాయితీ పథకాలను అమలు చేస్తున్నామని, సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం ఉద్యాన రైతులు, ఎఫ్‌పీవోలకు అందచేస్తున్న రాయితీ పథకాలపై ఆ శాఖ ఏడీ సుభాని వివరించారు. ఉద్యాన పంటల సాగు, గిట్టుబాటు ధర, మార్కెటింగ్, ఎగుమతుల్లో ఎదురవుతున్న సమస్యలు, పరిష్కారాలను గుజ్జు పరిశ్రమల ప్రతినిధులు, ఎఫ్‌పీవోలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ ఏడీ సుభాని, పండ్ల గుజ్జు పరిశ్రమల సంఘం నాయకుడు కట్టమంచి బాలకృష్ణారెడ్డి, రైతు నాయకుడు నాగేశ్వరరాజు, గుజ్జు పరిశ్రమల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలతో నష్టం : రైతులు

వరి పంట ఉత్పత్తికి అమలు చేస్తున్న ధరల స్థిరీకరణ విధంగా ఉద్యాన పంట ఉత్పత్తులకు ధరల స్థిరీకరణను అమలు చేయాలి. తద్వారా గిట్టుబాటు ధర లభిస్తుంది. టమోటా, ఇతర కూరగాయల విత్తనాలు నాణ్యత లేకపోవడం, నాసిరకం విత్తనాలు సరఫరాతో నష్టపోతున్నాం. ప్రభుత్వం రాయితీపై నాణ్యమైన కూరగాయల విత్తనాలను పంపిణీ చేయాలి. ఆధునిక సాగు పద్ధతులు, తక్కువ ఉత్పత్తి వ్యయంతో అధిక దిగుబడులకు అనుసరించాల్సిన ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించాలి. ఎఫ్‌పీవోల ఏర్పాటు మంచిదే. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలి.

మ్యాంగో బోర్డు ఏర్పాటుచేయాలి : గుజ్జు పరిశ్రమల ప్రతినిధులు

రాష్ట్రస్థాయిలో మ్యాంగోబోర్డు ఏర్పాటు చేయాలి. జిల్లా స్థాయిలో ఏర్పాటుతో ప్రయోజనం లేదు. బోర్డు ఏర్పాటుతో దేశవ్యాప్తంగా రోజువారి మామిడి ధరలు అందుబాటులోకి వస్తాయి. తద్వారా మామిడికి గిట్టుబాటు ధర దక్కనుంది. రైతులు పంట ఉత్పత్తిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి. సీజన్ల వారీగా టమోటా విస్తీర్ణం, దిగుబడులు, ధరల వివరాలను ముందస్తుగానే రైతులకు తెలియజేయాలి. రైతుల అభ్యున్నతికి తమవంతు కృషి చేస్తాం.

ఎస్వీయూలో పరిశోధక విద్యార్థిపై దాడి

రెండు వర్గాల విద్యార్థులపై కేసులు నమోదు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీలో పరిశోధక విద్యార్థిపై కొందరు యువకులు దాడికి పాల్పడిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. యూనివర్సిటీ పోలీసులు తెలిపిన వివరాలమేరకు.. ఎస్వీయూలోని ఐబ్లాక్‌లో ఉంటున్న పరిశోధక విద్యార్థి రామ్మోహన్, మాజీ పీజీ విద్యార్థి భాస్కర్ యాదవ్ స్నేహితులు. గత కొంతకాలంగా ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో సోమవారం రాత్రి భాస్కర్‌యాదవ్ మరో 20మందితో కలిసి వసతి గృహంలోకి ప్రవేశించి రామ్మోహన్‌పై దాడికి పాల్పడ్డారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యూనివర్సిటీ పోలీసులు భాస్కర్‌యాదవ్‌తో పాటు మరో 22 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసును నమోదుచేశారు. అంతకుముందు రామ్మోహన్, వెంకటేష్‌లు దాడిచేశారంటూ భాస్కర్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదుపై యూనివర్సిటీ పోలీసులు మరో కేసును నమోదు చేశారు. పరస్పరం ఫిర్యాదులు చేసుకుని కేసులు పెట్టుకున్న ఇరు వర్గాల వారు తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎన్ఎస్ఎఫ్)లో పనిచేస్తుండడం గమనార్హం.

ఢీకొన్న ద్విచక్ర వాహనాలు

ఐదుగురికి తీవ్ర గాయాలు



గాయపడిన నరసింహారావు

చింతలపాళెం (ఏర్పేడు), న్యూస్‌టుడే: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొట్టడంతో ఐదుగురు తీవ్రంగా గాయపడిన విషాద ఘటన మండలంలోని ఏర్పేడు- వెంకటగిరి ప్రధాన రహదారిపై చింతలపాళెం సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. 108 అత్యవసర వాహన సేవకుల కథనం ప్రకారం... మండలంలోని చింతలపాళెంకు చెందిన శివయ్య (33), మణి (30) ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై మంగళవారం ఎస్సీకాలనీకి వెళ్తుండగా అదే సమయంలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన నరసింహారావు(38)తో పాటు మరో ఇద్దరు మహిళలు ద్విచక్రవాహనంపై ఏర్పేడు సమీపంలో కూలి పనులు ముగించుకుని స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. చింతలపాళెం సమీపంలోకి రాగానే అదుపు తప్పి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో రెండు ద్విచక్రవాహనాల్లో ప్రయాణిస్తున్న ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులిచ్చిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకుని వైద్యం నిమిత్తం 108 అత్యవసర వాహనంలో తిరుపతికి తరలించినట్లు తెలిపారు.



హాజరైన అటవీశాఖ అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎఫ్‌ఓ చక్రపాణి

వన్య ప్రాణులను రక్షించండి

పశ్చిమ అటవీ శాఖాధికారి చక్రపాణి

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే : అటవీ సంరక్షణకు కృషి చేస్తూ.. వన్యప్రాణులను రక్షించాలని పశ్చిమ విభాగం అటవీ శాఖాధికారి చక్రపాణి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక అంబేడ్కర్ భవనంలో ఆశాఖ పశ్చిమ విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులు తరిగిపోతున్నాయని, వాటిని రక్షించేందుకు వన్యప్రాణి చట్టాలను పూర్తిగా అమలు చేయాలన్నారు. నిత్యం వారికి కేటాయించిన ప్రాంతాల్లో సంచరించి వృక్షాలు, జంతువులు, అటవీ సంపదను కాపాడాలని సూచించారు. అనంతరం అటవీ సంరక్షణ చట్టాల అమలు, చేపడుతున్న అభివృద్ధి పనులపై బీట్‌ల వారీగా సమీక్షించి సలహాలు సూచనలు చేశారు. దస్త్రాలను సక్రమంగా నిర్వహించాలని, నీటి కుంటలు, బయోకంచె ఏర్పాటు, తదితర పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో వెస్ట్ రేంజ్ అధికారి మాధవరావు, ఆశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినాయకసాగర్‌లో వృద్ధురాలి మృతదేహం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: నగరంలోని వినాయకసాగర్‌లో గుర్తుతెలియని వృద్ధురాలు పడి మృతిచెందిన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. అలిపిరి ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపిన వివరాలమేరకు.. స్థానిక కట్టకిందవూరు సమీపంలోని వినాయకసాగర్‌లో గుర్తుతెలియని వృద్ధురాలు రెండురోజుల క్రితం పడి మృతిచెందింది. సోమవారం సాయంత్రం సమాచారం అందుకున్న అలిపిరి పోలీసులు మృతదేహాన్ని వెలికితీసేందుకు ప్రయత్నించగా రాత్రి కావడంతో వీలుకాలేదు. మంగళవారం ఉదయం మృతదేహాన్ని వెలికి తీశారు. మృతురాలి వయసు 60 నుంచి 65 సంవత్సరాలు ఉంటుందని, సంఘటనా స్థలంలో ఆమె గుర్తింపునకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించలేదని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం ఎస్వీవైద్యకళాశాలకు తరలించి.. కేసును నమోదు చేశారు.




గుర్తుతెలియని మహిళ మృతదేహం

ఏడాదికి రూ.90 కోట్ల పరిహారం చెల్లింపు

- కిలోమీటరకు రూ.నాలుగు నష్టం
- తిరుపతి రీజియన్‌లో రూ.13 కోట్లకు నష్టం తగ్గింపు
- ఆర్టీసీ నెల్లూరు ఈడీ మహేశ్వర వెల్లడి

పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే : రోడ్డుప్రమాదాల్లో మృతిచెందిన వారి కుటుంబసభ్యులకు, గాయపడిన వారికి ఆర్టీసీ ఏడాదికి రూ. 90 కోట్ల మేర నష్టపరిహారం చెల్లిస్తోందని నెల్లూరు కార్యనిర్వాహక అధికారి (ఈడీ) మహేశ్వర అన్నారు. సోమవారం ఆయన పీలేరు డిపోను సందర్శించి నష్టాల తగ్గింపునకు తీసుకుంటున్న చర్యలను చిత్తూరు డిప్యూటీ సీటీఎం కృష్ణారావు, డిపో మేనేజరు జయచంద్రతో సమీక్షించారు. ఈ సందర్భంగా మహేశ్వర విలేకరులతో మాట్లాడుతూ నష్టాల తగ్గింపులో తిరుపతి రీజియన్ ఆదర్శంగా ఉందని గత ఏడాది రూ. 26 కోట్లు నష్టం ఉండగా ఈ ఏడాది రూ. 13కోట్లకు తగ్గించారన్నారు. తిరుపతి రీజియన్‌లోని డిపోలో నష్టాల తగ్గింపులో మదనపల్లె-1 ప్రథమ స్థానంలో ఉండగా పీలేరు ద్వితీయస్థానంలో ఉందని చెప్పారు. ఆర్టీసీ బస్సుల వల్ల కిలోమీటరుకు రూ. 35 రాబడి రావాల్సి ఉందని కానీ ప్రస్తుతం రూ. 31 వస్తోందని చెప్పారు. చిత్తూరు జిల్లాలో ఆటోలు తదితర వాహనాలు అక్రమంగా ప్రయాణికులను చేరవేస్తుండటం వల్ల రాబడిలో రోజుకు రూ. 40 లక్షల వరకు గండి పడుతోందన్నారు. అక్రమవాహనాలను అరికట్టాలని తాము రవాణాశాఖ అధికారులను కోరామని చెప్పారు. ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్రవాహనాల వల్ల జరుగుతున్నాయని, రోడ్డు మలుపులు ఎక్కువగా ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్న విషయాన్ని జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకువచ్చామన్నారు. ఆర్టీసీ బస్సులు నాలుగు లక్షల కిలోమీటర్లు తిరిగిన తరువాత కొత్త ఇంజిన్ మారుస్తున్నామని, పన్నెండు లక్షల కిలోమీటర్లు తిరిగిన తరువాత వాటి స్థానంలో కొత్త బస్సులు తెస్తున్నామని వివరించారు. ఆయన వెంట చిత్తూరు డిప్యూటీ సీటీఎం కృష్ణారావు, పీలేరు డిపో మేనేజరు జయచంద్ర ఉన్నారు.



పీలేరు డిపో పరిస్థితిని సమీక్షిస్తున్న ఈడీ మహేశ్వర

రూ.3.6 లక్షల గంజాయి పట్టివేత

రైల్వేస్టేషన్ (రేణిగుంట), న్యూస్‌టుడే: ఒడిశా నుంచి గుజరాత్‌కు సరఫరా చేస్తున్న రూ. 3.6 లక్షలు విలువ చేసే గంజాయిని రేణిగుంట రైల్వే భద్రత అధికారులు, సిబ్బంది మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ మధుసుధాన్, జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ తెలిపిన సమాచారం ప్రకారం... మంగళవారం మధ్యాహ్నం ఒడిశా రాష్ట్రం బరంపూర్‌కు చెందిన శంకర్‌ఆచారి, సంతోష్‌నాయక్, మరో నలుగురు యువకులు నాలుగు సంచుల్లో 52 కిలోల గంజాయిని డబ్బాల్లో వేసుకుని రైల్లో ఇక్కడికి వచ్చారు. ఒడిశా నుంచి నేరుగా గుజరాత్‌కు సరఫరా చేస్తే అనుమానం వస్తుందని, రేణిగుంట కేంద్రంగా వాటితో ఇక్కడికి చేరుకుని తిరిగి గుజరాత్‌కు తీసుకుని వెళ్లేందుకు ఒకటో నెంబర్ ప్లాట్‌ఫామ్‌లోకి చేరారు. ప్లాటఫామ్‌లో అనుమానంగా సంచరిస్తున్న శంకర్‌ఆచారి, సంతోష్‌నాయక్‌లను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించారు. వారు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అదుపులోకి తీసుకుని సోదా చేశారు. ఒక్కో డబ్బాలో రెండు కేజీల చొప్పున గంజాయిని 26 డబ్బాలను తయారు చేసి నాలుగు సంచుల్లో వేసుకుని తరలించే ప్రయత్నంలో పట్టుబడ్డారు. శంకర్‌ఆచారి, సంతోష్‌నాయక్‌ను అరెస్టు చేశారు. మరో నలుగురు పరారయ్యారని పోలీసులు తెలిపారు. వారి కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. అదుపులోకి తీసుకున్న వారిపై ప్రభుత్వ రైల్వే ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జీఆర్పీ ఎస్సై అనిల్‌కుమార్, ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది రాధాకృష్ణ, శివారెడ్డి, ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితులతో ఆర్పీఎఫ్ పోలీసులు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

నేనున్నా... పూలు ముట్టారో జాగ్రత్త


పూలకు కాపలాగా ఉన్న శునకం

నేను ఇక్కడే కాపలాగా ఉన్నా.. పూల వైపు వస్తే జాగ్రత్త అంటూ హెచ్చరిస్తోందీ శునకం. ఈ చిత్రం రామసముద్రం మండలం ఆర్.నడింపల్లె సమీపంలో మంగళవారం 'న్యూస్‌టుడే' కంటపడింది. శునకం యజమాని నాగేష్ కుటుంబసభ్యులు పొలంలో పూలు కోస్తున్నారు. పొలానికి దూరంగా చెట్టు నీడలో పూలను రాసిగా పోశారు. వాటికి ఎవరూ కాపలాగా లేరు. ఇంతలో ఆ శునకం ఎటునుంచి వచ్చిందో తెలీదుగానీ అక్కడ ఎవరూ లేరని గ్రహించి పూలారాసి వద్దే కూర్చుని కాపలాకాసింది. నమ్మినవారికి సాయంగా నేనున్నాననే విశ్వాన్ని చాటిచెప్పింది. శునకానికి తప్పక హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే మరి.

-ఆర్.నడింపల్లె(రామసముద్రం), న్యూస్‌టుడే

లోతట్టు... నీరు నిలవనట్టు!


చెరువలోనే సాగుచేస్తున్న వరిపైరు

రాజులు పోయారు.. రాజ్యాలు పోయాయి.. వారు చేసిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలిచిపోయాయి. శ్రీకృష్ణదేవరాయల పాలనాకాలంలో సాగునీటి వసతికి ప్రాధాన్యం ఇస్తూ చెరువులు విరివిగా తవ్వించారు. కొన్ని ఇప్పటికీ జలకళతో ప్రజలకు ఉపయోగపడుతున్నా.. మరికొన్ని అధికారుల కారణంగా కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. చిత్తూరు జిల్లా రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువును 1750 ఎకరాల విస్తీర్ణంలో ఆరు కిలోమీటర్ల పొడవున ఆనకట్ట ఉండేలా శ్రీకృష్ణ దేవరాయలు తవ్వించారు. చెరువు కింద దాదాపు 1700 ఎకరాల ఆయకట్టు ఉండగా.. వరి, చెరకు, ఇతర పంటలు సాగుచేస్తున్నారు. అధికారులు రైతులకు సాగు పట్టాలు ఇవ్వడం.. కొందరు ఆక్రమించుకోవడంతో చెరువు లోతట్టులోని 1750 ఎకరాల్లో నేడు కేవలం 42 ఎకరాలే మిగిలింది. పంటల సాగుతో చెరువులో నీరు నిలిచే పరిస్థితి లేకుండా పోయింది.

- ఈనాడు, తిరుపతి

వైద్యశాలల్లో మెరుగైన వసతులు

❖ పలువురు రోగులకు కలెక్టర్ చేయూత ❖ ప్రభుత్వ రుయా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: 'అవ్వా ఎక్కడి నుంచి వచ్చారు?.. ఎన్నిరోజులుగా ఆసుపత్రిలో ఉన్నారు?.. ప్రమాదం ఎలా జరిగింది' అంటూ జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వృద్ధ దంపతులను వివరాలు అడిగారు. తన భర్త చెంగల్‌రెడ్డి కడప జిల్లా పుల్లంపేట సమీపంలో రోడ్డుపై నడిచి వెళుతుండగా లారీ ఢీకొందని.. గాయాలైన ఆయన ఎడమకాలును మోకాలి వరకు వైద్యులు తొలగించారంటూ భార్య పద్మావతీ సమాధానం ఇచ్చారు. చంద్రన్న బీమా ద్వారా ఆర్థిక చేయూతకు రాజంపేట కార్మికశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

● పురుషుల శస్త్రచికిత్స వార్డులో పచ్చికాపలానికి చెందిన దాము అనే యువకుడు డయాలసిస్‌తో ఇబ్బంది పడుతుండడం గమనించి ఆయనకు మెరుగైన వైద్యసేవలను అందించాలని అధికారులను ఆదేశించారు.

● పొలం తగాదాలో తన భర్తను ప్రత్యర్థులు హతమార్చారని.. దాడిలో గాయపడిన తాత ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్నారని సాయం చేయాలని అదేవార్డులో చికిత్స పొందుతున్న బంగారుపాళ్యంకు చెందిన మహిళ కలెక్టర్‌ను కోరారు. స్పందించిన ఆయన ప్రత్యర్థులను వెంటనే అరెస్ట్ చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

● మంగళవారం ప్రభుత్వ రుయా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ హోదాలో ఆకస్మిక తనిఖీ చేపట్టిన సందర్భంగా బాధితుల ద్వారా వారి బాధలు తెలుసుకుని చలించిపోయిన ఆయన వారిని ఆదుకునేందుకు వెంటనే నిర్ణయాలు తీసుకున్నారు. తనిఖీల్లో భాగంగా ఆసుపత్రిలోని జనరల్ వార్డు, న్యూరోసర్జరీ వార్డు, మెదడు, వెన్నెముక, నరాల శస్త్రచికిత్స వార్డులు, నేత్రవిభాగం, ఎముకల విభాగాన్ని పరిశీలించారు.


వృద్ధ దంపతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న

రోగులకు మెరుగైన వైద్యసేవలు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవల కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించేందుకు వైద్యులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆకస్మిక తనిఖీల అనంతరం రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్‌తోపాటు విభాగాధిపతులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆసుపత్రుల అభివృద్ధికి పెద్దమొత్తంలో నిధులను మంజూరు చేశారని తెలిపారు. రుయా ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. పేదప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించేందుకు నిధులకొరత లేదని చెప్పారు. ఆసుపత్రి అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలకు కలెక్టర్ ఆమోదించారు.

24గంటలూ ల్యాబ్ సదుపాయం

ఆసుపత్రిలో సీసీ కెమెరాల ఏర్పాటు, కార్మికుల గది, ఆసుపత్రికి అవసరమైన మందులు, సెక్యూరిటీ, 24 గంటల ల్యాబ్ సదుపాయం, సాఫ్ట్‌వేర్‌ల ఏర్పాటుకు వెంటనే టెండర్లను ఆహ్వానించి వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కోసం రూ.4కోట్లను మంజూరు చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించారు. ఆసుపత్రిలో మూడు ఎక్స్‌రే మిషన్‌ల కొనుగోలుకు నిర్ణయించారు. ఎముకల విభాగంలో అదనపు వెంటిలేటర్లు, ఏసీల ఏర్పాటుకు, సైక్రియాట్రి విభాగంలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రుల్లోని వార్డులో ఫ్యాన్‌లు, లైట్ల మరమ్మతులు సకాలంలో చేపట్టాలని ఆదేశించారు. ప్రతి వార్డులో రోగులకు మినరల్ వాటర్‌ను అందించాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. సమావేశంలో ఎస్వీవైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి.రమణయ్య, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ గీతాంజలి, డిప్యూటీ ఆర్ఎంవో డాక్టర్ మునిరత్నం, ఆర్ఎంవో డాక్టర్ శ్రీహరి, విభాగాధిపతులు మార్కండేయశర్మ, ఆర్.రమేష్, ఏపీహెచ్ఎంఐడీసీ ఈఈ నగేష్ తదితరులు పాల్గొన్నారు.


రుయా విభాగాధిపతులతో సమావేశమైన జిల్లా కలెక్టర్

పద్మసరోవరంలో కలుషిత నీరు తొలగింపు

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి పద్మసరోవరంలో కలుషితమైన నీటిని తొలగించే కార్యక్రమం ప్రారంభమైంది. పద్మసరోవరంలోని నీరు దుర్గంధభరితంగా మారడంతో దాన్ని తొలగించాలని తితిదే నిర్ణయించింది. పాత నీటిని తొలగించి, పద్మసరోవరం శుభ్రం చేసే పనులు చేపట్టారు. సరోవరం లోపల అడుగున పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. నీటిని శుద్ధి చేసే యంత్రాలకు మరమతులు చేసి సిద్ధం చేశారు. మరో వారం రోజుల్లో కొత్త నీటిని నింపి అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు అధికారులు తెలిపారు.


పద్మసరోవరంలో నీటిని తొలగించిన దృశ్యం

రాష్ట్రాభివృద్ధి కోసమే శత చండీయాగం

నేటి నుంచి శిల్పారామంలో ప్రారంభం

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ శిల్పారామంలో శత చండీయాగాన్ని నిర్వహిస్తున్నట్లు తిరువణ్ణామలైకు చెందిన శ్రీఅరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ ట్రస్టు వ్యవస్థాపకులు శివానందలహరి స్వామి తెలిపారు. మంగళవారం తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన తర్వాత రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆయనకు చండీదేవి ఆశీస్సులు లభించాలని కోరుతూ యాగం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఐదు రోజుల పాటు జరిగే యాగంలో భాగంగా బుధవారం ఉదయం 8 గంటలకు ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. యాగంలో పాల్గొనే దంపతులకు ఉచిత ప్రవేశం కల్పించామన్నారు. తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిని కోరుతూ ప్రజలు యాగంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. శ్రీసాయిసుధా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత్రి డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ ఐదు రోజుల పాటు జరిగే కార్యక్రమం జయప్రదం కావాలని ఆకాంక్షించారు. అనంతరం యాగ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మదన్‌మోహన్‌నాయుడు, సందీప్, తెదేపా నగర అధ్యక్షుడు దంపూరి భాస్కర్‌యాదవ్, శిల్పారామం పరిపాలనాధికారి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శివానందలహరి స్వామి


పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా
రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి
అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా
సాగాలని ఆకాంక్షిస్తూ.
ఈనాడు ద్వారా వారికి అందించండి
పదవీ విరమణ శుభాకాంక్షలు...

వివరాలకు: ఈ క్రింది ఈనాడు కార్యాలయాన్ని లేదా
మీ సమీపంలోని ఈనాడు ఏజెంటును సంప్రదించండి.

తిరుపతి, చంద్రగిరి : 80085 97619, 91771 11035, 80087 09799
చిత్తూరు, కుప్పం, పలమనేరు : 80087 09804, 80085 13230
పూతలపట్టు : 90007 66013, 80087 09804 గంగాధరనెల్లూరు : 80085 13230, 80087 09804
మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు : 80080 01768 పీలేరు : 80087 09803, 80080 01768
శ్రీకాళహస్తి : 80087 09802, 91771 11035 నగరి : 76750 60158, 80083 13113
సత్యవేడు : 91771 11035

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT